TELTEL/2016/69862
# జనం పవర్
తెలుగు దినపత్రిక
JANAM POWER
కరీంనగర్ సోమవారం 08.09.2025 సంపుటి : 10 సంచిక : 102 పేజీలు : 12 వెల 05/-
Karimnagar Monday 08.09.2025 Volume : 10 Issue : 102 Pages : 12 Cost 05/-




EDITOR:
BANDARI MARUTHI




# 'స్థానికం' ఏ పార్టీకి అనుకూలం

కాంగ్రెస్ మెజార్టీ స్థానాలను గెలుచుకోగలదా?
బీసీ రిజర్వేషన్ల అంశం ఓట్లను రాల్చేనా?
ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటి?
కవిత, కాళేశ్వరం అంశాలతో గులాబీ విలవిల
పల్లెల్లో పట్టులేని కాషాయపార్టీ..
అధ్యక్షుడి పరిస్థితి అయోమయం
ప్రభుత్వ వ్యతిరేకతతో ఎవరికి లాభం ?
హామీల అమలుకాకపోవడంతో
కాంగ్రెస్ పార్టీకి నష్టమేనా?
ఈ ఎన్నికలు రేవంత్ రెడ్డికి అగ్ని పరీక్షేనా?

**జనం పవర్, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు ఏ పార్టీకి అనుకూలంగా మారతాయి? కాంగ్రెస్‌కు మెజార్టీ సాధ్యమవుతుందా? బీసీ రిజర్వేషన్ల అంశం ఓట్లను రాల్చేనా? బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటి? కవిత, కాళేశ్వరం వివాదాలు గులాబీ పార్టీని ఇబ్బంది పెడతాయా? కాషాయ పార్టీ (బీజేపీ) పల్లెల్లో పట్టు సాధించలేకపోతోందా? ప్రభుత్వ వ్యతిరేకత ఎవరికి లాభిస్తుంది? హామీల అమలు లోపించడం కాంగ్రెస్‌కు నష్టం కలిగిస్తుందా? ఈ ఎన్నికలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అగ్నిపరీక్ష కాగలవా? ఈ అంశాలను ఈ కథనంలో తెలుసుకుందాం. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ పార్టీలకు ఒక సవాలుగా మారాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 సీట్లతో అధికారంలోకి వచ్చింది, బీఆర్ఎస్ 39 సీట్లతో ప్రతిపక్షంగా నిలిచింది. బీజేపీ 8 సీట్లు, ఎంఐఎం 7 సీట్లు, సీపీఐ 1 సీటు సాధించాయి. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బలమైన పునాది ఉందని సూచిస్తున్నాయి. అయితే, స్థానిక ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో

..మిగతా 2లో

# శభాష్ పోలీసులు..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందలు
- నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించడంతో ప్రశంసలు
- అన్ని శాఖల సహకారంతోనే విజయవంతంగా నిమజ్జనం
- బడా గణేష్ నిమజ్జనం అనుకున్న దానికంటే ముందు జరిగింది
- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్
- ప్రశాంతంగా ముగిసిన గణపయ్య నిమజ్జనం
- శామీర్‌పేట్ చెరువుకు 4,600 విగ్రహాల రాక



**జనం పవర్, హైదరాబాద్ :**

గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగియడంపై సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పోలీసు శాఖపై ప్రశంసలు కురిపించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పని చేశారన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. మరోవైపు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలను పోలీసులు సడలించారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ రాకపోకలను పునరుద్ధరించారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్, లిబర్టీ, బషీర్‌బాగ్, అసెంబ్లీ,

..మిగతా 3లో

3



# చంద్రగ్రహణం కారణం వల్ల..

- మళ్లీ తెల్లవారు జామున 3గంటలకు సుప్రభాతంతో దర్శనాలు
- రాష్ట్రంలోని పలు ఆలయాలు కూడా మూసివేత

## గురుకులాలపై ఎందుకింత వివక్ష

- ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి జీతాల్లేవు
- రెండు నెలలుగా తీవ్ర ఇబ్బందుల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులు
- కేసీఆర్ హయాంతో దేశానికే ఆదర్శంగా గురుకులాలు
- ఇది కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనం
- మాజీ మంత్రి హరీశ్ రావు

3

## స్థానిక ఎన్నికలకు బీఆర్ఎస్ కసరత్తు

- జిల్లాల పర్యటనకు సిద్ధమైన కేటీఆర్
- దసరా లోపే ప్రచారానికి ప్రణాళికలు

2

## ఇతరులతో సహజీవనం చేస్తే భరణం రాదు



- ఢిల్లీ ఫ్యామిలీ కోర్టు తీర్పు

## ఆ చట్టాలవల్లే పెరుగుతున్న కేసులు

- కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి
- సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టీకరణ

3

## 800కుపైగా డ్రోన్లు, క్షిపణులు

- ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా
- ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారి
- ఈ దాడుల్లో ఓ చిన్నారి సహా ముగ్గురు మృతి
- కీవ్‌లోని మంత్రుల భవనం పాక్షికంగా ధ్వంసం
- మాస్కోపై ఆంక్షలు విధించాలని ప్రపంచ దేశాల పిలుపు
- ప్రకటించిన ఉక్రెయిన్ ప్రతినిధి యూరీ ఇహ్నాత్

2





# పదేళ్లుగా ఓటు చోరీ

- అప్పటి నుండి వాళ్లను కాపాడుతున్నరు
- ఎన్నికల కమిషన్ సాయంతోనే ఇదంతా..
- ఓట్లు తొలగించిన డాటా కమిషన్ బయటపెట్టట్లే
- ఇప్పుడు బీహార్ లో కూడా అలాగే చేస్తున్నారు
- త్వరలోనే డబుల్ ఇంజిన్ సర్కారు కూలబోతుంది
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆగ్రహం

**జనం పవర్, హైదరాబాద్ :**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల కమిషన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా ఈసీ ఓటు చోరులను కాపాడుతూ వస్తూ.. కీలక సమాచారాన్ని దాచి పెట్టిందని విమర్శించారు. 2023లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటరు జాబితా

..మిగతా 2లో







Contact: 96181 81112




# ఇతరులతో సహజీవనం చేస్తే భరణం రాదు

- ఢిల్లీ ఫ్యామిలీ కోర్టు తీర్పు

**జనం పవర్, హైదరాబాద్ :**
ఇతర పురుషుడితో సహజీవనం చేస్తూ భర్త నుంచి భరణం పొందేందుకు ఒక మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ ఫ్యామిలీ కోర్టు కొట్టివేసింది. మరో వ్యక్తితో ఆ మహిళ సహజీవనం చేస్తోందనే కారణంతో ఆమెకు భరణం హక్కు ఉండదని ఫ్యామిలీ కోర్టు స్పష్టం చేసింది. తన మాజీ భర్త చట్టపరంగా, నైతికంగానూ తనకు భరణం చెల్లించాల్సిన బాధ్యత ఉందని మహిళ వాదించినప్పటికీ కోర్టు ఆ వాదనలో పసలేదని తిరస్కరించింది.

గతంలో జరిగిన విచారణలోనూ డీఎన్ఏ పరీక్ష ఫలితాల ప్రకారం ఆమె పిల్లల్లో ఒకరికి మాజీ భర్త తండ్రి కాదని నిర్ధారణ అయింది. ప్రస్తుతం ఆమె మరో వ్యక్తితో సహజీవనం చేస్తూ, అనేక ఆస్తుల నుంచి నిరంతరంగా ఆదాయం పొందుతున్న అంశాలను కోర్టు పరిగణనలోకి తీసుకుని తాజా పిటిషన్‌పై నిర్ణయం తీసుకుంది. నేర శిక్షాస్మృతిలోని 125(4)సెక్షన్ ప్రకారం మరో వ్యక్తితో సహజీవనం చేస్తున్న భార్యకు భరణం పొందగోరే హక్కు ఉండదని ఫ్యామిలీ కోర్టు స్పష్టం చేసింది. ''డీఎన్ఏ రిపోర్ట్‌తో పాటు విడాకుల తీర్పును ఈ మహిళ ఎప్పుడూ సవాలు చేయలేదు. అంటే ఆ నిర్ణయాలను ఆమె అంగీకరించినట్లే. ముఖ్యంగా భరణం అడిగిన మహిళ ఆర్థికంగా స్వతంత్రురాలు. అనేక ఆస్తుల నుంచి ఆదాయం పొందుతున్నారు. కనీసం పిల్లల పోషణ బాధ్యత కూడా ఈమెకు లేదు. భర్తే పిల్ల బాధ్యతలు, ఖర్చులు చూసుకుంటున్నారు. అత్త హత్య కేసులో నిందితురాలిగా నాలుగేళ్లపాటు ఈమె జైలులో ఉండి వచ్చారు. ఆమె తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు. ఆ కేసు ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టులో ఉంది. ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, ఆమెకు భరణం ఇవ్వాల్సిన అవసరం లేదు'' అని ప్రిసైడింగ్ ఆఫీసర్ నమ్రత అగర్వాల్ తన తీర్పులో పేర్కొన్నారు.

# డ్రాగన్, ఏనుగులతో ఎలుగుబంటి కలిసింది

- అమెరికాకు పుతిన్ హెచ్చరిక

**జనం పవర్, హైదరాబాద్ :**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై ప్రపంచంలోనే అత్యధికంగా 50 శాతం సుంకాలను విధించారు. ఈ నేపథ్యంలో, భారత్, చైనాలు గత ఘర్షణలను మరించి స్నేహంగా మెలగాలని నిర్ణయించుకున్నాయి. దీనికి ఇటీవల చైనాలో జరిగిన ఎస్‌సీఓ సమ్మిట్ వేదికగా నిలిచింది. ఏడేళ్ల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ చైనా పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. మోడీజిన్‌పింగ్‌పుతిన్ ఉల్లాసంగా మాట్లాడుకుంటున్న ఫోటో ప్రపంచ వ్యాప్తంగా వైరల్‌గా మారింది.
తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అమెరికాకు పరోక్ష హెచ్చరికలు జారీ చేశారు. ఇండియాచైనా సంబంధాలను ఉద్దేశిస్తూ ''డ్రాగన్‌ఏనుగు'' డ్యాన్స్‌కు మీడియా రష్యా ''ఎలుగుబంటి''ని జోడించిందని ఆయన అన్నారు. తరుచుగా చైనాను డ్రాగన్‌తో, భారత్‌ని ఏనుగులో పోలుస్తారు. ఇటీవల, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భారత్‌చైనాలను ఉద్దేశిస్తూ.. డ్రాగన్‌ఎలిఫెండ్ డ్యాన్స్ ప్రపంచానికి మంచిదని అన్నారు. ఇక్కడ ''ఎలుగుబంటి'' రష్యాకు ప్రతీక. పుతిన్ ఈ వ్యాఖ్యల్ని 2025 ఈస్ట్రన్ ఎకనామిక్ ఫోరంలో చేర్చారు. '' ఎలుగుబంటి రష్యాకు ప్రతీక, కానీ ఇది తూర్పు సరిహద్దు ప్రాంతం కాబట్టి, ఇక్క ఉన్న అమూర్ పులి(సైబీరియన్ టైగర్) ను ఉపయోగిస్తే బాగుండేది'' అని పుతిన్ చమత్కరించారు. ఇదిలా ఉంటే, పరోక్షంగా ట్రంప్‌కు, అమెరికాకు పుతిన్ వార్నింగ్ ఇచ్చారు. అమెరికా జాతీయ చిహ్నమైన రెండు తలల గద్ద గురించి ప్రస్తావిస్తూ.. తూర్పు, పశ్చిమం వైపు చూస్తుంది, కానీ ''దక్షిణం'' కూడా ఉంటుందని మీకు తెలుసు అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భారత్, చైనా వంటి దేశాలతో పాటు వర్తమాన దేశాలను ''గ్లోబల్ సౌత్''గా వ్యవహరిస్తారు. ఈ ఉద్దేశంతోనే పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# 800కుపైగా డ్రోన్లు, క్షిపణులు



- ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

**జనం పవర్, హైదరాబాద్ :**
ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భారీ స్థాయిలో విరుచుకుపడింది. ఏకంగా 800కుపైగా డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది. యుద్ధం మొదలు ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారి. అదేవిధంగా తొలిసారి ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ ప్రతినిధి యూరీ ఇన్హాత్ ఈ దాడులను ధ్రువీకరించారు. ప్రత్యర్థి దేశం 13 క్షిపణులూ ప్రయోగించిందన్నారు. 747 డ్రోన్లు, నాలుగు క్షిపణులను నేలకూల్చినట్లు చెప్పారు. 54 డ్రోన్లు, తొమ్మిది క్షిపణులు కీవ్ సహా దేశవ్యాప్తంగా 37 ప్రాంతాలను తాకినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ఓ చిన్నారి సహా ముగ్గురు మృతి చెందారు. పదుల సంఖ్యలో పౌరులు గాయపడ్డారు. రష్యా దాడుల్లో కీవ్‌లోని మంత్రుల భవనం పాక్షికంగా ధ్వంసమైంది. ఇందులో ఉక్రెయిన్ మంత్రుల నివాసాలు, కార్యాలయాలు ఉన్నాయి. శత్రుదేశం దాడిలో తొలిసారి ఓ ప్రభుత్వ భవనం దెబ్బతిన్నట్లు ఉక్రెయిన్ ప్రధాని యూలియా స్విరెదెన్కో తెలిపారు. ''భవనాన్ని పునర్నిర్మించుకోవచ్చు.. కానీ, ప్రాణాలను తిరిగి తీసుకురాలేం కదా'' అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు మాస్కోపై ఆంక్షలు విధించాలని పిలుపునిచ్చారు. అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ దాడులను తీవ్రంగా ఖండించారు. రాజకీయ సంకల్పంతో క్రెమ్లిన్ దుశ్చర్యలను అడ్డుకోవచ్చన్నారు. మరోవైపు.. కీవ్ సైతం రష్యాకు చెందిన ద్రుజ్బాబా చమురు పైప్‌లైన్‌పై ప్రతీకార దాడులు చేపట్టింది.

# 'స్థానికం' ఏ పార్టీకి అనుకూలం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ఇప్పటికీ బలంగా ఉందని, ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఆ పార్టీ పట్టు కొనసాగుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీజేపీ పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా హైదరాబాద్‌లో కొంత ఆదరణ పొందినప్పటికీ, గ్రామీణ ఓటర్ల మనసు గెలవడంలో ఇంకా వెనుకబడి ఉంది. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీ తీవ్రంగా ఉంటుందని, బీజేపీ మూడో స్థానంలో నిలవగలదని అంచనా.




**కాంగ్రెస్ మెజార్టీ సాధిస్తుందా?**
2023 ఎన్నికల్లో కాంగ్రెస్ 64 సీట్లతో స్పష్టమైన మెజార్టీ సాధించింది. అయితే, స్థానిక ఎన్నికల్లో ఈ ఆధిక్యం కొనసాగుతుందా అనేది ప్రశ్న. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై దృష్టి సారించింది. రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు ప్రజల్లో సానుకూల స్పందనను రాబట్టాయి. అయితే, హామీల అమలులో జాప్యం, ఆర్థిక ఇబ్బందులు కాంగ్రెస్‌కు సవాళ్లుగా మారాయి. బీఆర్ఎస్, బీజేపీలు కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించడం ద్వారా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ మెజార్టీ సాధించాలంటే, గ్రామీణ, పట్టణ ఓటర్లను సమతూకంలో ఆకర్షించడం కీలకం. బీసీ రిజర్వేషన్ల అంశం తెలంగాణ రాజకీయాల్లో ఎప్పటినుంచో కీలకమైన అంశం. బీసీ ఓటర్లు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, రిజర్వేషన్ల అమలుపై అసంతృప్తితో ఉన్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ అసంతృప్తి బీఆర్ఎస్‌కు లాభించే అవకాశం ఉంది, కానీ కాంగ్రెస్ బీసీలకు సంబంధించిన కొత్త పథకాలను ప్రకటిస్తే ఈ ఓట్లను తనవైపు తిప్పుకోగలదు.

**బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటి?**
గత దశాబ్దం పాటు తెలంగాణను ఏలిన బీఆర్ఎస్ 2023 ఎన్నికల్లో ఓటమితో గట్టి దెబ్బ తిన్నది. కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో బెయిల్‌పై విడుదలైనప్పటికీ, ఈ వివాదం పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీసింది. కవిత పార్టీ నుంచి బహిష్కరించబడటం.. సొంతపార్టీమీద హరీశ్ రావు మీద విమర్శలు చేయడం బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అవినీతి ఆరోపణలు కూడా బీఆర్ఎస్‌కు పెద్ద సవాలుగా మారాయి. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని ఆరోపించారు. ఈ ఆరోపణలు ఓటర్ల మనసులో ప్రభావం చూపుతున్నాయి. అయినప్పటికీ, బీఆర్ఎస్ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ బలమైన సంస్థాగత నిర్మాణం కలిగి ఉంది. కేసీఆర్ నాయకత్వంలో పార్టీ తిరిగి పుంజుకునేందుకు ప్రయత్నిస్తోంది, కానీ కవిత, కాళేశ్వరం వివాదాలు గులాబీ పార్టీని ఇబ్బందిపెడుతున్నాయి.

**పల్లెల్లో పట్టు లేని అయోమయం**
బీజేపీ (కాషాయ పార్టీ) తెలంగాణలో తన ఆధిపత్యాన్ని విస్తరించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. 2023 ఎన్నికల్లో 8 సీట్లు సాధించిన బీజేపీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా విడుదల చేసిన "సకల జనుల సౌభాగ్య తెలంగాణ" మేనిఫెస్టోలో ధరణి స్థానంలో మీ భూమి యాప్, నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్ల రద్దు వంటి హామీలను ప్రకటించింది. అయితే, గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి ఇంకా బలమైన నాయకత్వం, సంస్థాగత నిర్మాణం లోపిస్తున్నాయి. బండి సంజయ్ నాయకత్వంలో పార్టీ కొంత ఊపు సంతరించుకున్నప్పటికీ, అధ్యక్షుడి పరిస్థితి అయోమయంగా ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పల్లెల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లతో పోలిస్తే బీజేపీ బలహీనంగా ఉంద., ఇది స్థానిక ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగించవచ్చు.

**ప్రభుత్వ వ్యతిరేకతతో ఎవరికి లాభం?**
ప్రభుత్వ వ్యతిరేకత ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి బీఆర్ఎస్, బీజేపీలకు లాభించే అవకాశం ఉంది. హామీల అమలులో జాప్యం, ఆర్థిక సంక్షోభం, హైడ్రా ప్రభావం వంటి అంశాలు కాంగ్రెస్‌పై ప్రజల్లో అసంతృప్తిని పెంచాయి. బీఆర్ఎస్ ఈ అసంతృప్తిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు కేసీఆర్ నాయకత్వంలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అయితే, బీజేపీ కూడా ఈ అసంతృప్తిని తనవైపు తిప్పుకునేందుకు కేంద్రంలో తమ ప్రభుత్వ విజయాలను హైలైట్ చేస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకత ఓటర్లను ఎటు మళ్లిస్తుందనేది ఎన్నికల సమయంలోనే తేలుతుంది. కాంగ్రెస్ 2023 ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు లోపం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్థిక సహాయం వంటి పథకాలు ప్రకటించినప్పటికీ, వీటి అమలులో జాప్యం, ఆర్థిక ఇబ్బందులు కాంగ్రెస్‌కు సవాళ్లుగా మారాయి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్య, ఉపాధి కల్పనలో కొన్ని విజయాలు సాధించినప్పటికీ, హామీల అమలు పూర్తిగా సంతృప్తికరంగా లేదని ఓటర్ల అభిప్రాయం. ఈ లోపం కాంగ్రెస్‌కు నష్టం కలిగించవచ్చు, ముఖ్యంగా గ్రామీణ ఓటర్లలో, బీఆర్ఎస్ ఈ అంశాన్ని ఎత్తిచూపి ఓట్లను ఆకర్షించే అవకాశం ఉంది.

**రేవంత్ రెడ్డికి అగ్నిపరీక్ష**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. రేవంత్ రెడ్డి విద్య, ఉపాధి, పెట్టుబడుల ఆకర్షణలో సానుకూల చర్యలు తీసుకున్నారు. ఉదాహరణకు, 922 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం, మిస్ వరల్డ్ 2025 ఈవెంట్‌కు ఏర్పాట్లు చేయడం వంటి కార్యక్రమాలు ఆయన దూకుడును చాటుతున్నాయి. అయితే, హామీల అమలులో జాప్యం, బీఆర్ఎస్, బీజేపీల నుంచి వచ్చే విమర్శలు రేవంత్‌కు ఈ ఎన్నికలను అగ్నిపరీక్షగా మార్చాయి. ఆయన నాయకత్వంపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కాంగ్రెస్ విజయానికి కీలకం. తెలంగాణ స్థానిక ఎన్నికలు 2025 రాజకీయ పార్టీలకు సవాలుగా మారనున్నాయి. కాంగ్రెస్ మెజార్టీ సాధించాలంటే హామీల అమలు, బీసీ ఓటర్ల మద్దతు కీలకం. బీఆర్ఎస్ కవిత, కాళేశ్వరం వివాదాల నుంచి కోలుకుని గ్రామీణ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. బీజేపీ పట్టణ ప్రాంతాల్లో బలపడినప్పటికీ, పల్లెల్లో పట్టు సాధించడం సవాలుగా ఉంది. ప్రభుత్వ వ్యతిరేకత, హామీల అమలు లోపం ఓటర్ల మనస్తత్వాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ ఎన్నికలు రేవంత్ రెడ్డికి అగ్నిపరీక్ష కాగలవు, అదే సమయంలో తెలంగాణ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టం.

# స్థానిక ఎన్నికలకు బీఆర్ఎస్ కసరత్తు

- జిల్లాల పర్యటనకు సిద్ధమైన కేటీఆర్
- దసరా లోపే ప్రచారానికి ప్రణాళికలు



**జనం పవర్, హైదరాబాద్ :**
స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతలో భాగంగా జిల్లాల పర్యటనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దిశగా పార్టీ కేడర్‌ను సమాయత్తం చేయడం పైనా దృష్టి పెట్టనున్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేలా కార్యక్రమాలను చేప ట్టనున్నారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 10, 11 తేదీల్లో కొత్తగూడెం, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేటీఆర్ పర్యటించనున్నారు.13న గద్వాల నియోజకవర్గంలో జరిగే ర్యాలీ, బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొంటారు. సుమారు వారం రోజులుగా ఎర్రవల్లి నివాసంలోనే ఉంటున్న కేటీఆర్.. కేసీఆర్‌తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తన సోదరి, ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడంతో పార్టీలో నెలకొన్న గంద రగోళానికి తెరపడిందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో జరుగనున్న ఎన్నికలపై కేటీఆర్ దృష్టి కేంద్రీకరించారు. దసరా పండుగ లోపు వీలైనన్ని జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు షెడ్యూలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించిన నియోజకవర్గాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు లక్ష్యంగా ఇతర పార్టీల నుంచి నేతలు, కార్యకర్తల చేరికల వ్యూహానికి పదును పెడుతున్నారు. కాగా, ఈ నెల 13న గద్వాల పర్యటనలో మాజీ మున్సిపల్ చైర్మన్ కేశవ్ బీఆర్ఎస్‌లో చేరనున్నారు. సీనియర్ నేత హరీశ్‌రావు లక్ష్యంగా ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు చేసిన నేప థ్యంలో శనివారం మధ్యాహ్నం కేసీఆర్ ఎర్రవల్లి నివాసానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. లండన్ నుంచి తిరిగివచ్చిన హరీశ్‌రావు కూడా వెళ్లారు. ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ తదితరులు కేటీఆర్‌తో భేటీ అయ్యారు. వారంతా కేసీఆర్‌ను కూడా కలిసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు పార్టీ తదుపరి కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. కేసీఆర్‌ను హరీశ్‌రావు మర్యాదపూర్వకంగానే కలిశారని, ఈ భేటీలో ఎమ్మెల్సీ కవిత అంశం ప్రస్తావనకు రాలేదని తెలిసింది.



# పదేళ్లుగా ఓటు చోరీ

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ఓట్లను తొలగించడానికి చేసిన యత్నానికి సంబంధించిన కీలకమైన డేటాను ఇప్పటికీ ఎన్నికల కమిషన్ బయటపెట్టలేదని అన్నారు.
మే 2023 కర్ణాటక ఎన్నికలకు ముందు అలంద్ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నాలను తమ పార్టీ బయటపెట్టిందని ఖర్గే పేర్కొన్నారు. అప్పట్లో దీనివల్ల వేలమంది ఓటర్లు తమ ఓటు హక్కులు కోల్పోయారన్నారు. ఓటర్లను మోసం చేయడానికి జరిగిన భారీ ప్రయత్నానికి స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కీలక విషయాలను దాచిపెట్టి.. ఓట్ల చోరీ వెనక ఉన్న వారిని ఈసీ సమర్థంగా రక్షించిందన్నారు. ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారిని కాపాడటమే లక్ష్యంగా ఈసీ పదేళ్లుగా పని చేస్తోందన్నారు. అందుకు చట్టాలను మార్చడానికి కూడా వెనకాడట్లేదన్నారు. నాడు కర్ణాటకలో చేసిన విధంగా ప్రస్తుతం బిహార్‌లోనూ ఓటు చోరీకి పాల్పడడానికి కేంద్రం, ఈసీ కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు.
కేంద్రం చేస్తున్న కుట్రలో భాగంగానే ప్రస్తుతం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలలో ఎన్డీయే ప్రభుత్వం ఓట్ల చోరీ చేసిందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీ ని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని అన్నారు. త్వరలో ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కూలిపోతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా బిహార్‌లో చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర' దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందన్నారు.

# బీసీల గురించి బండి సంజయ్, అర్వింద్ ఎందుకు మాట్లాడట్లేదు?

- మహేశ్‌కుమార్ గౌడ్

**జనం పవర్, హైదరాబాద్ :**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకాకుండా భాజపా అడ్డుకుంటోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఆ పార్టీ ఎప్పుడూ మతం, దేవుడి పేరు చెప్పి రాజకీయాం చేస్తోందన్నారు. కామారెడ్డిలో ఈ నెల 15న బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన సన్నహాక సమావేశంలో మహేశ్‌గౌడ్ మాట్లాడారు. ''కామారెడ్డి గడ్డమీద బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాం. హామీ ప్రకారం మూడు బిల్లులు చేసి కేంద్రానికి పంపించాం. ఈ రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోంది. బీసీల గురించి బండి సంజయ్, ధర్మపురి అర్వింద్ ఎందుకు మాట్లాడటం లేదు?అవినీతి సొమ్ము పంపకాల్లో తేడా రావడంతో కవిత బయటపెట్టింది. ఇదే విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే కవితను ప్రజలు నమ్మేవారు''అని చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.





# పాలస్తీనా జెండాలతో ముస్లిం యువకుల హల్చల్

- కాకినాడలో కార్లలో తిరుగుతూ ప్రదర్శన

జనం పవర్, హైదరాబాద్ :

కాకినాడలో మిలాద్ ఉన్‌నబీ ర్యాలీ సందర్భంగా పాలస్తీనా జాతీయ జెండాలతో కార్లలో వెళ్లిన యువకులను ముస్లీం మత పెద్దలు వివరణ అడిగారు. తప్పు జరిగింది ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కానివ్వమని సదరు యువకులు క్షమాపణ చెప్పారు. ఈ ఘటనపై రంగంలోకి దిగిన పోలీసులు మిలాద్ ఉన్‌నబీ ర్యాలీలో పాల్గొంటూ కార్లపై పాలస్తీనా జెండాలను కొందరు ముస్లిం యువకులు ఎగుర వేసినట్లు గుర్తించారు. ఈ ఘటనపై కొందరు యువకులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. పాలస్తీనా జాతీయ జెండాలను ఎందుకు ప్రదర్శించారు? ఎవరు తయారు చేశారు? బయట నుంచి ఎవరైనా వచ్చారా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. కానీ, యువకులు మాత్రం తమకు వేరే ఉద్దేశం లేదని, పాలస్తీనా యుద్ధంలో అమాయకులు చనిపోతున్నందుకు వారికి సపోర్టుగా మాత్రమే ఈ జెండాలను ప్రదర్శించామని వెల్లడించారు. కాగా, ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత



- చంద్రగ్రహణం కారణం వల్ల..
- మళ్లీ తెల్లవారు జామున 3గంటలకు సుప్రభాతంతో దర్శనాలు
- రాష్ట్రంలోని పలు ఆలయాలు కూడా మూసివేత

జనం పవర్, హైదరాబాద్ :

చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు శ్రీవారి ఆలయాన్ని అధికారులు మూసివేశారు. ఇవాళ మధ్యాహ్నం 2 గంటల వరకు 27,525 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం అన్ని ఆర్జిత సేవలు రద్దు చేశారు. అర్ధరాత్రి 12 తర్వాత నిర్వహించే ఏకాంత సేవను మధ్యాహ్నం 3 గంటలకే పూర్తి చేశారు. భూవరాహస్వామి ఆలయంతో పాటు, అన్న ప్రసాద వితరణ కేంద్రాలను సైతం మూసివేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా 50 వేల పులిహోర, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచి శుద్ధి చేశాక 3 గంటలకు సుప్రభాతంతో దర్శనాలు ప్రారంభిస్తామని, అప్పటి నుంచే సర్వదర్శనం క్యూలైన్‌లోకి భక్తులను అనుమతిస్తామని తితిదే అధికారులు తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా శ్రీశైలం మల్లన్న, ఒంటిమిట్ట కోదండరామస్వామి, భద్రాచలం సీతారామచంద్రస్వామి, సింహాచలం అప్పన్న, బెజవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఆలయం సహా తెలుగు రాష్ట్రాల్లోని దేవాలయాలన్ని మూసివేశారు.

# ఆ చట్టాలవల్లే కోర్టుల్లో పెరుగుతున్న కేసులు

- కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి
- సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ స్పష్టీకరణ

జనం పవర్, హైదరాబాద్ :




తొందరపాటుతో చేస్తున్న లోపభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అభిప్రాయపడ్డారు. చట్టాలను లోపరహితంగా తీర్చిదిద్దడానికి భాగస్వాములందరితో సంప్రదించాలని సూచించారు. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో ఈ కసరత్తు తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'క్షేత్రస్థాయి వాస్తవాలు, రాజ్యాంగ సవరణలు, చట్టాల ప్రభావాలను ఎప్పటికప్పుడు అంచనా వేయాల్సి ఉంది. చట్టాలు అమల్లోకి వచ్చిన దశాబ్దాల తర్వాతైనా ఏ సవరణలు నిజంగా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చాయన్న అంశాన్ని నిపుణులు, మేధావులు విశ్లేషించాలి.

దీనిద్వారా ఆ మార్పులు కేవలం లాంఛనప్రాయంగానే ఉన్నాయా.. వ్యవస్థ ఉద్దేశాన్ని నెరవేర్చాయా.. వాటిని తదుపరి సవరించాల్సిన అవసరం ఉందా.. అని నిర్ధారించుకోవాల్సి ఉంది' అని అభిప్రాయపడ్డారు. తమిళనాడులోని కట్టన్‌కులత్తూర్‌లో ఉన్న ఎస్ఆర్ఎం స్కూల్ ఆఫ్ లాలో శనివారం 'లెక్స్‌పోజియం 2025 ద క్రాడిల్ ఫర్ ఫ్యూచర్ జ్యూరిస్ట్స్' పేరుతో నిర్వహించిన జాతీయ కాంక్లేవ్‌లో ఆయన కీలకోపన్యాసం చేశారు. ఈ కాంక్లేవ్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్, సీనియర్ న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ పాల్గొన్నారు.

**మౌలిక వసతుల బాధ్యత ప్రభుత్వాలదే..**

న్యాయ వ్యవస్థలో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజల అవసరాలను తీర్చేలా కోర్టులను మలచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టం చేశారు. 'సకాలంలో ఖాళీలను భర్తీ చేసి, ప్రాసిక్యూటర్లను నియమించడంపైనే న్యాయ వ్యవస్థ సమర్థత ఆధారపడి ఉంటుంది. మనం ఇప్పుడు పరిపాలనా జోక్యం అతిగా ఉన్న కాలంలో నివసిస్తున్నాం. పేలవంగా రూపొందించిన అతి నిబంధనలు ఎక్కువ వివాదాలను సృష్టిస్తున్నాయి. ఈ సంస్కృతే కేసుల పెండింగ్ భారాన్ని పెంచుతోంది. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి. లేదంటే ప్రజలకు కోర్టులను ఆశ్రయించడం మినహా మరో గత్యంతరం ఉండదు' అని పేర్కొన్నారు.

**ప్రాసిక్యూషన్లకు స్వతంత్రత కల్పించాలి**

'ప్రస్తుత నేర న్యాయ వ్యవస్థలో విచారణ ప్రక్రియే శిక్షగా మారింది. దీన్ని సరిదిద్దడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నుంచే సంస్కరణలు మొదలుపెట్టాలి. వారికి సంపూర్ణ స్వతంత్రతనిచ్చి కోర్టులకే జవాబుదారీగా ఉండేలా చూడాలి. తప్పులకు పోలీసులనూ జవాబుదారీ చేయాలి. లేదంటే తప్పుగా, నిదానంగా జరిగే దర్యాప్తులు అమాయక ప్రజల అనవసర నిర్బంధానికి దారితీస్తాయి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో గాంధీ, నెహ్రూ, అంబేడ్కర్, టంగుటూరి ప్రకాశం, పటేల్, సి.రాజగోపాలాచారి.. వలస పాలకుల అన్యాయానికి వ్యతిరేకంగా దేశాన్ని జాగృతం చేశారు. న్యాయవాదులైన వీరంతా దేశం కోసం నిర్వహించిన పోరాటంలో తమ స్వేచ్ఛను త్యాగం చేశారు.

స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ రచన, శాసన వ్యవస్థల రూపకల్పనలోనూ న్యాయవాదులు కీలకపాత్ర పోషించారు. న్యాయ వ్యవస్థపై ఉన్న గురుతర బాధ్యతను వారి వారసత్వం గుర్తు చేస్తోంది. కానీ ప్రస్తుత రోజుల్లో శాసన వ్యవస్థలోకి కొద్దిమంది న్యాయవాదులే ప్రవేశిస్తున్నారు. ప్రస్తుతం ఎదుటివారి దురదృష్టాన్ని లాభదాయకంగా మార్చుకుంటున్నారన్న విమర్శలు ఎదురవుతున్నాయి. ఫీజు కోసం వాళ్లు ఒక కారణాన్ని సృష్టిస్తారని.. ఎంత చెడులోనైనా మెరిట్‌స్‌ను, ఎంత మంచిలోనైనా లోపాలను చూపుతారని, 5 రూకలు ఈ రోజు నేరస్థుణ్ని సృష్టిస్తే.. పది రూకలు రేపు వారి మరకను చెరిపేస్తాయన్న నానుడి ఉంది. న్యాయవాదులు ఆర్థిక ప్రయోజనాలకు అతీతంగా పనిచేయాలి' అని జస్టిస్ ఎన్.వి.రమణ సూచించారు.

**వైవిధ్యానికి ప్రాధాన్యమివ్వాలి**

'ధర్మాసనాల్లో వైవిధ్యం, సమ్మిళితం ఉండాలి. 75 ఏళ్ల సుప్రీంకోర్టు చరిత్రలో ఇప్పటివరకూ 11 మంది మహిళలే న్యాయమూర్తులు కాగలిగారు. మన వ్యవస్థలు మన సామాజిక స్వరూపాన్ని ప్రతిబింబించాలి. మనకు గొప్ప రాజ్యాంగం ఉన్నా రాజ్యాంగ వ్యవస్థ సమర్థంగా పనిచేయడం లేదు. దాన్ని సరిగా అమలు చేసేలా కృషి చేసి... రాజ్యాంగం లక్ష్యాలను నెరవేర్చేందుకు ప్రయత్నించాలి' అని జస్టిస్ ఎన్.వి.రమణ పిలుపునిచ్చారు.

# శభాష్ పోలీసులు..

(మొదటి పేజీ తరువాయి)

లక్డీకాపూల్ మార్గాల్లో రాకపోకలను పునరుద్ధరించారు. రహదారులపై పేరుకుపోయిన చెత్తను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు.

**అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిమజ్జనోత్సవం: సీపీ సీవీ ఆనంద్**



అన్ని శాఖల సమన్వయంతో గణేశ్ నిమజ్జనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. 40 అడుగుల కంటే ఎత్తు ఉన్న విగ్రహాలు ఈసారి పెరిగాయన్నారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి సమన్వయంతో అనుకున్న సమయం కంటే ముందే బడా గణేశుడి నిమజ్జనం పూర్తయిందని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో సీపీ మాట్లాడారు.

శోభాయాత్రలో జరిగిన గొడవలపై 5 కేసులు నమోదు చేశామని.. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన 1,070 మందిని పట్టుకున్నామన్నారు. నిమజ్జనంలో సాంకేతికతను ఉపయోగించామని చెప్పారు. 9 డ్రోన్లు వాడినట్లు తెలిపారు. 25 హైరైజ్ భవనాలపై కెమెరాలు పెట్టి మానిటరింగ్ చేశామని సీపీ వివరించారు. సీఎం ఆకస్మిక తనిఖీ చేయడం మంచిదేనని.. దీని వల్ల ఎలాంటి సమస్య రాలేదన్నారు.

**శామీర్‌పేట్ చెరువుకు 4,600 విగ్రహాల రాక**

గణేష్ నిమజ్జనం సందర్భంగా శామీర్ పేట్ పెద్ద చెరువును సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి సందర్శించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్ని శాఖల అధికారులకు సూచనలు ఇచ్చారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా మొదటి రోజు నుంచి శామీర్ పేట్ పెద్ద చెరువులో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. శనివారం శామీర్ పేట్ పెద్ద చెరువు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్రమాలను మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి సందర్శించారు. శనివారం నాటికి సుమారు 4 వేల 600 వరకు గణేష్ నిమజ్జనాలను చేసుకోవడం జరిగిందని చెప్పారు. షిఫ్టుల వారిగా పోలీసు సిబ్బంది చెరువు వద్ద విధులు నిర్వహించడం జరిగిందన్నారు. భక్తులు కూడా పోలీసులకు సహకరించి నిమజ్జన లను ప్రశాంతంగా జరుపుకున్నారని డీసీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల సందర్భంగా ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ నుంచి సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించడం జరిగిందని కరెంట్ ఏడిఈ అశోక్ రావు తెలిపారు. గత పది రోజులుగా పోలీసు, మున్సిపల్ సిబ్బంది, వైద్య శాఖకు అందుబాటులో ఉండి ఎవరికి ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకున్నామన్నారు. గణేష్ శోభయాత్రలో భక్తులు తెచ్చే గణనాధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామన్నారు. దీనికి సహకరించిన భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ లు కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఏసీపీ లు బాల గంగిరెడ్డి, వెంకట్ రెడ్డి, సీఐ లు శ్రీనాథ్, గురవయ్య, మధుసూదన్, రాజు, లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, అసిస్టెంట్ వంశీకృష్ణ, లైన్మెన్ నరసింహ, ఆర్టీసీఎన్ నజీర్ ఖాన్, ఆర్టీసీఎన్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలపై ఎందుకింత వివక్ష

- ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి జీతాల్లేవు
- రెండు నెలలుగా తీవ్ర ఇబ్బందుల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులు
- కేసీఆర్ హయాంతో దేశానికే ఆదర్శంగా గురుకులాలు
- ఇది కాంగ్రెస్ అసమర్ధ పాలనకు నిదర్శనం
- మాజీ మంత్రి హరీశ్ రావు

జనం పవర్, హైదరాబాద్ :



గురుకులాల్లో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వని దుస్థితి అని హరీశ్‌రావు విమర్శించారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదు ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించమని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నేనే ఇకనుంచి గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయని విమర్శించారు. కల్తీ ఆహారం పెడితే జైలుకే అని ఇచ్చిన ప్రకటనలు గాలి మాటలయ్యాయయని అన్నారు. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయని హరీశ్‌రావు విమర్శించారు. నాడు 294గా ఉన్న గురుకులాల సంఖ్యను 1024 కి పెంచిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. గురుకులాల్లో లక్ష 90 వేలుగా ఉన్న విద్యార్థుల సంఖ్యను ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను కేసీఆర్ అందించారని తెలిపారు. విద్యపై చేసే వ్యయాన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించిన కేసీఆర్ గురుకులాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి దిగజారిందని అన్నారు. ఇది మీ అసమర్థత పాలనకు మరో నిదర్శనమని పేర్కొన్నారు. గురుకులాలంటే ఎందుకు మీకు అంత చిన్న చూపు అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి గాడిదప్పిన గురుకుల విద్యా వ్యవస్థపై శ్రద్ధ వహించమని సూచించారు. తక్షణమే గురుకులాల సమస్యలను పరిష్కరించాలన్నారు. 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలను చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## భాజపాను నమ్ముకుంటే భారత రాష్ట్ర సమితి భవిష్యత్తు దెబ్బతింటుంది: కూనంనేని

జనం పవర్, హైదరాబాద్ :



భాజపాభారత రాష్ట్ర సమితికి మధ్య అవగాహన ఒప్పందం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో భారాస ఎవరికి ఓటు వేస్తుందో చెప్పాలన్నారు. భాజపాని నమ్ముకుంటే భారత రాష్ట్ర సమితి భవిష్యత్తు దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం అవినీతిపై పారదర్శక విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును తిరిగి చేపట్టాలి ప్రభుత్వానికి సూచించారు. ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకొని, వారి కుటుంబాలను భాజపా చీల్చుతుందని సీపీఐ సీనియర్ నేత నారాయణ విమర్శించారు. ''జమ్ముకశ్మీర్, తమిళనాడు, మహారాష్ట్రలోనూ కుటుంబాలను చీల్చింది. లిక్కర్ కేసు అంటూ కవితను జైలుకు పంపించారు. చివరకు కవిత సొంత పార్టీ పెట్టుకునే పరిస్థితి వచ్చింది. ఉపరాష్ట్రపతి ఎన్నికలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వలేదంటే భాజపాభారత రాష్ట్ర సమితి మధ్య ఒప్పందం ఉన్నట్లేనని భావించాలి''అని అన్నారు.

# అభివృద్ధిని ఆకాశానికి ఎత్తిన నాయకుడు నిరంజనుడు

- రెండేళ్లలో రెండింతల ప్రజాభిమానం పొందిన ప్రజా నాయకుడు నిరంజనుడు

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ :**

పిలిస్తే పలుకుతాడు.తెలిస్తే వస్తాడు నిరంజనుడు.ప్రజాసేవకు ఓటమి గెలుపులతో పనిలేదు ప్రణాళికే ప్రధానం.రెండేళ్లలో రెండింతల ప్రజాభిమానం పొందిన ప్రజా నాయకుడు నిరంజనుడు.నాయకులకు ఎన్నికలలో ఓటమి, గెలుపులు ఉంటాయి ఓటమిని కూడా సాదరంగా ఆహ్వానించి రెట్టించిన ఉత్సాహముతో ప్రజల,నాయకుల,కార్యకర్తల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న ప్రజా నాయకుడు నిరంజన్ రెడ్డి.

అభివృద్ధిలో కొత్తపుంతలు తొక్కిచి శాశ్వత అభివృద్ధి సాధించి ప్రజల గుండెలో నిలిచిన నాయకుడు .మూడు ఏండ్లు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ఉండి ప్రజలు కలలు కన్న రోడ్ల విస్తరణ, రాజులకే రారాజుగా నిలిచి శతాబ్దాల క్రితం నిర్మించిన గొలుసు కట్టు చెరువులను పునరుద్ధరణ చేసి పట్టణములో భూగర్భ జలాలు పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం,శాశ్వత సాగునీరు,త్రాగు నీరు తెచ్చిన తెచ్చిన నిరంజనుడు.ఒకే ఒక్కసారి ఎమ్మెల్యే ఎన్నికై మళ్ళీ ఎన్నికల నాటికి లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తేనే ఎన్నికలలో పోటీ చేస్తా అని శపథం చేసిన అపర భగీరథుడు నిరంజనుడు. పదవీ కాలంలో రెండు ఏండ్లు కరోనాతో దేశం అచేతన స్థితిలో పడిన వనపర్తిలో అభివృద్ధి ఆగనీయని అభినవ నాయకుడు నిరంజనుడు. కేవలం మూడు ఏండ్ల పదవి కాలములో నియోజకవర్గాన్ని, జిల్లా కేంద్రములో అభివృద్ధిని ఆకాశానికి ఎత్తిన నాయకుడు నిరంజనుడు.జిల్లా కేంద్రం సాధించి మౌలిక వసతులు అయిన కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కాలేజ్ జె.ఎన్.టి.యు కాలేజ్ ఐ.టి.టవర్,మహిళా అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల. 600 పడకల మాత శిశు సంక్షేమ ఆసుపత్రి. క్రిటికల్ కేర్ సెంటర్, ప్రకృతి వైపరిత్యాలకు తట్టుకొనే హై లెవల్ బ్రిడ్జీలు, దుర్గంధం వెదజల్లే మారెమ్మ కుంటను కూరగాయల మార్కెట్ గా రూపొందించడం.





పట్టణానికి తలమానికంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్,విదేశీ స్థాయిలో వేసైడ్ మార్కెట్,టౌన్ హాల్, పట్టణములో ఏకో పార్క్ నిర్మాణం.వార్డ్ వార్డులో ఉన్న పార్కుల సుందరీకరణ పేద ప్రజల కోసం 3వేల డబల్ బెడ్ రూమ్స్.నియోజకవర్గ వ్యాప్తంగా చెరువుల, కుంటల నిర్మాణంతో సస్యశామలమైన పంటలు.చెబితే భారతం రాస్తే రామాయణంలా సాగిన అభివృద్ధి నిరంజనుడి సొంతం.ముప్పై ఏండ్లలో సాధించని అభివృద్ధిని మూడు ఏండ్లలో చూపిన అభినవ నాయకుడు నిరంజనుడు. అన్నింటికి మించి ఓడినా కుంగిపోకుండా నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇస్తూ అండగా నిలబడడం నాయకత్వ లక్షణానికి నిదర్శనం.సంతోషమైన, దమైన,పండగైన, పబ్బమైన పిలిస్తే పలికే నాయకుడిగా ప్రాచుర్యం పొంది ప్రజలతో మమేకమౌతున్న నాయకుడు నిరంజనుడు.కార్మిక,కర్షక, ద్యార్థి,మేధావి,హరిజన,గిరిజన, బడుగు బలహీన , మైనార్టీ,దళిత బంధువులు తప్పు చేశామా అని బాధపడుతున్న వైనం.నిజం నిలకడ మీద తెలుస్తుంది అనడానికి నిరంజనుడికి ప్రజల నుండి వస్తున్న ఆదరణే నిదర్శనం.

**రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా కుంటల పునర్నిర్మాణం**

పెద్దగూడెం తండా రైతుల కోరిక మేరకు అదివారం క్రాస్ రోడ్డు ప్రక్కన వాటర్ షెడ్ అంతర్భాగంలో నిర్మించిన కుంటను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకులు రైతులతో కలసి సందర్శించారు.ఈ సందర్భంగా రైతులు ఈ కుంటను ఆధునీకరించడం ద్వారా 50ఎకరాలకు సాగునీరు అందుతుందని ఈ కుంట చిన్నదిగా ఉండడంతో చాలిచాలని సాగు నీరు అందుతుందని కాబట్టి కుంట ఎత్తు నాలుగు ఫీట్లు పెంచి భీమా కాలువ ద్వారా పైపు లైన్ వేసి పునరుద్ధరించాలని రైతులు నిరంజన్ రెడ్డినీ కోరారు.ఈ ప్రాంతాన్ని సునిశితంగా పరిశీలించిన నిరంజన్ రెడ్డి రైతుల సంక్షేమమే లక్ష్యం అని నిపుణుల సలహాతో సాధ్య అసాధ్యాలను చర్చించి భీమా కాలువ నుండి పైప్ లైన్ వేయించి కుంటను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు .రైతులు సంతోషం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యకర్తలతో ఉత్సాహంగా గడిపారు.

మండల పర్యటనలో భాగంగా కార్యకర్త గోవిందు నాయకు నూతన స్కూటినీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్వయంగా నడిపి ఉత్సాహపరిచారు. అనంతరం ఒక టీ స్టాల్ దగ్గర నాయకులు, కార్యకర్తలతో కలసి తేనీరు సేవించి పార్టీ గురించి ప్రజా సమస్యల గూర్చి చర్చించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, మాధవ్ రెడ్డి,నరసింహ,ధర్మా నాయక్,మహేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, చిట్యాల.రాము,కృష్ణా నాయక్, రూప్లనాయక్, భీముడు, గోవిందు, పాండు, శంకర్,హనుమంతు నారియా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**పలు కుటుంబ సభ్యుల పరామర్శ**

రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దొడ్డి కురుమయ్య తల్లి ఆకస్మికంగా మరణించడంతో నేడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎం డి మైనుదిన్ ఆకస్మికంగా మరణించడంతో నేడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన గడ్డకరి సునీత వెంకటేష్ ఉప సర్పంచ్ సర్పంచ్ మోటార్ సైకిల్ నుంచి కింద పడినందున వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.అదే గ్రామానికి చెందిన సోషల్ మీడియా జానయ్య మోటార్ సైకిల్ నుండి కింద పడినందున వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసున్నారు. మాజీ మంత్రి వెంట మాజీ జడ్పీటీసీ బీమయ్య, బీఆర్ఎస్ సీనియర్ లీడర్ శివరాం రెడ్డి మాజీ ఎంపీటీసీ శ్రీశైలం , మాజీ కోప్షన్ ఎండ్ ఖాజా , సోషల్ మీడియా నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## అప్పలాయ చెరువు గ్రామం రికార్డ్ బ్రేక్

- గణేష్ నిమజ్జనం సందర్భంలో లడ్డు వేలంపాటలో..

**జనం పవర్, సిద్దిపేట సెప్టెంబర్:07**

నంగునూర్ మండలం చిన్న గ్రామం అప్పలాయచెరువు గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పోయినసారి రికార్డ్ బ్రేక్ చేసి అంటే గత సంవత్సరం 50,000, వేల రూపాయలకు వేలం పోగా ఈ సంవత్సరం మళ్ళీ మండలంలోనే అన్ని గ్రామాలు అప్పలాయచెరువు వైపు చూసేలా లడ్డు వేలం పాట రికార్డుల మోత మోగించి ఏకంగా 76000, వేల రూపాయలు వేలం వేసి గెలుచుకోవడం జరిగింది. చిన్న గ్రామపంచాయతీ ఐనా అప్పలాయచెరువు మరోసారి రికార్డుల మోత మోగించింది ఈ వేలంలో గ్రామస్థులైన కల్వాల విఠల్ రెడ్డి గారు, మరియు నాయిని శ్రీకాంత్ రెడ్డి, గార్లు ఇరువురు సొంతం చేసుకున్నారు. వినాయక నిమజ్జనం శోభాయాత్ర చాలా ప్రశాంతంగా భజనలతో ఆటపాటలతో వినాయకుని నిమజ్జన. శ్రీ సిద్ధి వినాయక యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ముగిశాయి.

## హలో పెన్షన్దారుడా చలో కలెక్టరేట్



**జనం పవర్, సిద్దిపేట, సెప్టెంబర్:07**

చుంచు రమేష్ మాదిగ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి మరియు సామ్రాట్ ప్రకాష్ మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో సిద్దిపేటలోని మూడో వార్డులో పెన్షన్ దారుల సమావేశం తో పాటు చేయూత పెన్షన్ దారుల కన్వీనర్గా బెల్లా రాజమణి, మోత్కూరి లక్ష్మి గారిని మరియు బీడీ కార్మికుల కన్వీనర్ గా బిల్లా జ్యోతి గారిని ప్రకటించడం జరిగింది పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం సోమవారం ఉదయం11: గంటలకు, ప్రాంతంలో వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, బీడీ, ఒంటరి మహిళ పెన్షన్ దారుల 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచాలని వికలాంగులకు 4000 రూపాయలు ఉన్న పెన్షన్ 6000 రూపాయలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు జరగబోతున్న నేపథ్యంలో రేపు పెద్ద ఎత్తున సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ ఎంఎస్ఎఫ్ వివిధ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వృద్ధులు వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ గీత చేనేత పెన్షన్ దారులను కలుపుకొని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈరోజు సిద్దిపేట హెడ్ కోటర్ రెండో వార్డు నరసాపురం గ్రామంలో పెద్ద ఎత్తున పెన్షన్ దారుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో చేయూత పెన్షన్ దారులు వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు బీడీ పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన నిమజ్జన ఉత్సవాలు





**జనం పవర్, సిద్దిపేట, నంగునూర్ సెప్టెంబర్ 07**

మండల వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన వినాయక నిమర్జనాలు పురస్కరించుకొని రాజగోపాల్ పేట్ ఎస్సై టి. వివేక్ మాట్లాడుతూ తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకుని వినాయకుడు గంగమ్మ వోడి కి నిమజ్జనానికి వెళ్లే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి మరియు గ్రామాలలో ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు మండపాల నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రశాంత మైన వాతావరణంలోపండగ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

## మానవత్వం మరో పేరు ఎమ్మెల్యే వీరేశం



**జనం పవర్ నక్రేకల్ సెప్టెంబర్7**

నకిరేకల్ పట్టణానికి చెందిన కందాల భారత్వాజ్ రెడ్డి అనారోగ్యంతో భాదపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నరు

## పాము కాటుతో ఆవు మృతి

**జనం పవర్, కోహెడ మండలం,**

సిద్దిపేట జిల్లా,కోహెడ మండలంలో, ఆరేపల్లి గ్రామనికి చెందిన. ధోనే మహేందర్, పాడి ఆవుకు.పాముకాటు వేయడంతో ఆ కుటుంబానికి జీవనాధారమైన ఆవు చనిపోగా ,రైతు కన్నీరు మున్నీరు అయ్యాడు.మమ్మల్ని ప్రభుత్వంమే ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు. ధోనే మహేందర్, రైతు మాట్లాడుతూ ఆవు సుమారు 70,000 వేయిల రూపాయలు ఉంటుందని.తన కుటుంబ పోషణకు పెద్ద దిక్కైనటువంటి. ఆవు మృతి పట్ల రైతు కన్నీరు పెట్టుకున్నాడు.రైతును వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని. కుటుంబ సభ్యులు. గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

- అఖిలపక్ష ఐక్యవేదిక
- అధ్యక్షుడు సతీష్ యాదవ్

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ 7 :**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన వారిని సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక.గురుపూజ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయడం ఆనవాయితీగా కొనసాగుతుందని అందులో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిలో అందుబాటులో ఉన్న ఉర్దూ మీడియం జి.హెచ్.ఎం పి.గాయత్రిని, జడ్పీ.హెచ్.ఎస్ బాలుర స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు గుంట్ల గురురాజు యాదవ్ ని, మరొక స్కూల్ అసిస్టెంట్ పలుస శ్రీనివాస్ గౌడ్ ను అదివారం అఖిలపక్ష ఐక్యవేదిక



అధ్యక్షుడు సతీష్ యాదవ్, వారి సహచరులు కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి లో మేధావులు ఉపాధ్యాయులు ఉద్యోగులు మంచివారిని అందర్నీ సన్మానించడం అఖిలపక్ష ఐక్యవేదిక బాధ్యతగా తీసుకొని వారిని సన్మానించడం జరుగుతుందని, అందుబాటులో ఉన్న వారిని సన్మానిస్తూ వెళ్తామని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య ,బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి నాగరాజు రమేష్ జింగిడిపురం రవి, విజేత రాములు, జడ్పీ.హెచ్.ఎస్ బాలుర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్ళు ,ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్ళు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనాలు



- కనుల పండుగ శోభయాత్ర
- గంగమ్మ ఒడికి గణనాథుడు
- శోభయమానంగా గణనాధుల నిమజ్జనోత్సవం, సిద్దిపేట కోమటి చెరువు, పరిసరాలలో పండుగ శోభ

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ :**

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ మాట్లాడుతూ చవితి పండుగను ఘనంగా జరుపుకున్న మండపల నిర్వాహకులకు,ప్రజాప్రతినిధులకు మున్సిపల్ సిబ్బందికి, ప్రజలకు, పోలీస్ సిబ్బందికి మరొకసారి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులు ఘనంగా పూజలందుకొని నిమజ్జనం సమయంలో నిమజ్జనాలు ప్రశాంతంగా జరగాలని అటు పోలీస్ సిబ్బంది మరియు మునిసిపల్ సిబ్బంది పనిచేసిన తీరు చాలా బాగుందని కమిషనర్ మాట్లాడారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జనం జరగడం, మరియు ప్రశాంతంగా గణేష్ నిమజ్జోత్సవ పోలీసులపై జిల్లా సిపి ప్రశంసలు తెలిపారు.



## రుద్రారం గణేష్ గడ్డలో వినాయకుడి లడ్డూ వేలం పాట హోరాహోరీ

**జనం పవర్, పటాన్చెరు (రుద్రారం), సెప్టెంబర్ 7 :**

గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని రుద్రారం గణేష్ గడ్డ స్వయంభుగా వెలసిన శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో లడ్డూ వేలం పాటను ఘనంగా నిర్వహించారు. మొదటి లడ్డూను తెల్లాపూర్ మున్సిపాలిటీ ఈదుల నాగులపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు బాలగౌని సాయి చరణ్ గౌడ్ రూ.7 లక్షలకు దక్కించుకున్నారు. రెండవ లడ్డూ రామచంద్రాపురం పట్టణానికి చెందిన వరుణ్ రూ.3 లక్షల 40 వేలకు, మూడవ లడ్డూ రుద్రారం గ్రామానికి చెందిన పట్నం రామారావు రూ.2 లక్షల 50 వేలకు సొంతం చేసుకున్నారు. లడ్డూలను పొందిన భక్తులకు ఆలయ సిబ్బంది శ్రీ సిద్ధి వినాయక స్వామివారి దర్శనం చేయించి, వారిని సన్మానించారు. లడ్డూ దక్కించుకోవడం తమకు మహా భాగ్యమని, వినాయకుడి ఆశీస్సులతో కుటుంబ సభ్యులు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాట శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, గణేష్ దేవస్థానం మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఆలయ ఈఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్ణిమ శక్తి ఉద్ధృతం – ఆధ్యాత్మిక లోకంలో ప్రకంపనలు!

- **పిసిపాటి హరిబాబు శర్మ (సామవేద పండితులు)**

**కరీంనగర్, సెప్టెంబర్ 7, 2025:**



ఈ రోజు పూర్ణిమ కావడంతో, చంద్రుడి ప్రభావం అత్యంత శక్తివంతంగా ఉంటుంది. శతభిషం నక్షత్రం వలన విద్య, ధ్యానం, మరియు ఆధ్యాత్మిక కృషిలో పురోగతి సాధించడానికి అనుకూల సమయం. సుకర్మ యోగం ఉన్నందున ధన, విద్య, ఆధ్యాత్మిక సాధనల్లో విజయాలు సాధించడానికి శుభకరంగా ఉంటుంది.రాహుకాలం, యమగండం, దుర్ముహూర్తం వంటి సమయాల్లో ముఖ్యమైన పనులు ప్రారంభించకూడదు. అమృతకాలంలో ప్రార్థనలు, పూజలు, ధ్యానం, కొత్త కార్యక్రమాలు ప్రారంభించడం శుభంగా ఉంటుంది.సూర్యుడు సింహ రాశిలో ఉండటం వలన వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలు, ధైర్యం, దృఢతా లక్షణాలు బలపడతాయి.చంద్రుడు కుంభ రాశిలో ఉండటం వలన ఆలోచనలు స్వతంత్రంగా, భవిష్యత్తుకు ప్రణాళికాత్మకంగా ఉండే శక్తి కలుగుతుంది.పూర్ణిమ రోజున చార్య, యజ్ఞాలు, స్నానం, దానం వంటి కార్యక్రమాలు జరుపుకోవడం అత్యంత శ్రేయస్కరంగా ఉంటుంది. సంపూర్ణ చంద్ర గ్రహణం జరిగినందున ఆధ్యాత్మిక శక్తులు, భావోద్వేగ ప్రేరణలు గణనీయంగా ఉంటాయి. ధ్యానం, జపం, వ్రతాలు, హోమాలు ఈ రోజున మరింత ఫలప్రదంగా ఉంటాయి.లోకాసు సమస్తాసు సుఖినోభవంతు- అందరూ సుఖంగా, శాంతిగా, సంపూర్ణతతో ఉండేలా ప్రార్థన చేయడం ఈ పూర్ణిమలో అత్యంత శ్రేయస్కరంగా ఉంటుంది.

# క్రమశిక్షణ, సెల్ఫ్ డిఫెన్స్‌కు కరాటే ఉపయోగం : నీలం మధు ముదిరాజ్

**జనంపవర్, పటాన్చెరు, సెప్టెంబర్ 7:**



స్వీయ క్రమశిక్షణ, ఆత్మరక్షణకు కరాటే విద్య ఎంతో ఉపయోగకరమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ఆదివారం శంకర్పల్లి మున్సిపాలిటీ మోకీల పరిధిలోని పిఆర్‌ఆర్ గార్డెన్స్‌లో, ముఖ్య నిర్వాహకుడు టీ. కుమార్, స్పాన్సర్ మన్నె వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి సక్సెస్ శోటోకాన్ కరాటే చాంపియన్‌షిప్-2025 పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కరాటే విద్య శారీరక వ్యాయామానికి తోడ్పడటమే కాకుండా ఆత్మరక్షణకు కూడా అత్యంత అవసరమని అన్నారు. మహిళలు తమ భద్రత కోసం తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలని సూచించారు. కరాటే సాధకులకు నిరంతరం శిక్షణ అందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో కరాటే అభ్యాసకులకు తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ర్యక్రమంలో నిర్వాహకులు, కరాటే పోటీదారులు, విద్యార్థులు నీలం మధుకు ఘన స్వాగతం పలికి సన్మానించారు.

# ధర్మ సమాజ్ పార్టీ నూతన మండల కమిటీ ఎన్నిక

- **మండల అధ్యక్షులుగా జిల్లా నగేష్**

**జనం పవర్ మాడుగులపల్లి సెప్టెంబర్ 7;**



రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ తరి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం ధర్మ సమాజ్ పార్టీ మాడుగులపల్లి నూతన మండల కమిటీ ని ఎన్నుకున్నారు.మండల కమిటీ అధ్యక్షునిగా జిల్లా నగేష్, ఉపాధ్యక్షులు రవి,బాలరాజు. ప్రధాన కార్యదర్శి క్రాంతి, మట్టయ్య కార్యదర్శి సందీప్, కోశాధికారి చందు కమిటీ మెంబర్స్ ప్రేమ్ సాగర్ ,మహేందర్ ,పరుశురాం, కిరణ్ ,సుమంత్, కార్తీక్ లను నూతనంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నా ఎన్నికకు సహకరించిన జిల్లా, నియోజకవర్గ కమిటీకి మండల కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.వెనుకబడిన ఎస్సీ బీసీ ఎస్టీ కోసం కష్టపడి నా వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# బొంతపల్లిలో చంద్రగ్రహణం సందర్భంగా వీరభద్ర స్వామి ఆలయ ద్వారాల మూసివేత



**జనంపవర్, పటాన్చెరు, సెప్టెంబర్ 08:**

పౌర్ణమి సందర్భంగా బొంతపల్లి వీరభద్ర స్వామి దేవస్థానంలో చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ధర్మకర్త అశోక్ గౌడ్, దేవస్థాన పర్యవేక్షణ సోమయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్రగ్రహణం కారణంగా ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు ఆలయ ద్వారాలను సంప్రదాయబద్ధంగా మూసివేయగా, రాత్రి 9.50 గంటల నుండి సోమవారం తెల్లవారుజామున 1.31 గంటల వరకు చంద్రగ్రహణం కొనసాగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గ్రహణం ముగిసిన అనంతరం సోమవారం ఉదయం శాస్త్రోక్త పద్ధతిలో శుద్ధి, మంగళ హారతి తదితర కార్యక్రమాలు పూర్తి చేసిన తరువాత భక్తులకు దర్శనానికి ఆలయ ద్వారాలు మళ్లీ తెరవనున్నట్లు అధికారులు ప్రకటించారు.

అదనపు ఈఓ సి.హెచ్. వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్మెంట్లలో వేచి ఉన్న భక్తులందరికీ నిర్దేశిత సమయానికి అనుగుణంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పల్లె హెడ్ మాస్టర్ కు పట్నంలో ఘనమైన సత్కారం

- **డా.అతీఖ్ కు, ఉత్తమ టీచర్ అవార్డుతో సన్మానించిన- ఇఖ్రా గ్రూప్ ఆఫ్ డాక్టర్స్**

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ 7 :**




ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్, మలక్‌పేట్‌లోని మెస్కో ఆడిటోరియంలో నిర్వహించిన బెస్ట్ టీచర్ ల సన్మాన కార్యక్రమంలో డాక్టర్ అతీఖ్ అహ్మద్ ను డాక్టర్ల సంఘం ఘనంగా సన్మానించింది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా, జిల్లా ఉత్తమ హెడ్‌మాస్టర్ గా, రాష్ట్ర ఉత్తమ ఉద్యోగి గా అవార్డులను అందుకున్న డా. అతీఖ్ అహ్మద్ విద్యారంగంలో అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం చేపట్టారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అజ్జకోలు లో తన హయాంలో వరుసగా ఆరు సంవత్సరాలు పది పరీక్షల్లో 100% ఫలితాలు సాధించి అజ్జకోలు గజ్జె గళ్ళు గళ్ళు మని మారుమోగించిన కృషీవలుడు గా పేరు గాంచారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాలమకుల , శంషాబాద్ లో స్వల్ప కాలంలోనే అనేక సమస్యలు పరిష్కరించి, పాఠశాల రూపురేఖలను మార్చి విజయవంతంగా తన సేవలను పూర్తి చేసిన ఆదర్శ హెడ్‌మాస్టర్‌గా గుర్తింపు పొందారు. ప్రార్థనగా విధిని చేయండి అని భావించి, విద్యార్థుల విజయాలే గురువుల కృషికి కొలమానం అనే లక్ష్యంతో ఆయన వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వహించడం అతనికే చెల్లింది అని వక్తలు అభినందించారు.ఎనర్జిటిక్ టీచర్‌గా, డైనమిక్ హెడ్‌మాస్టర్‌గా, విద్యా శాఖలో లెజెండ్‌గా ఎన్నో, ఎన్నెన్నో సేవలు అందించి, అనేక అవార్డులు/రికార్డులతో సన్మానం పొంది, పేరు గాంచిన ప్రఖ్యాతుడు అతీఖ్ అని వక్తలు కొనియాడారు. నీకు ఉన్న ఆస్తి ఎప్పటికైనా చెబుతుంది స్వస్తి, కానీ గురువు నేర్పిన విజ్ఞానం ఎప్పుడూ చేస్తుంది దోస్తీ అంటూ తన ప్రేరణాత్మక తరగతుల ద్వారా అనేకమందికి మార్గదర్శకం చేసిన మహనీయుడు డాక్టర్ అతీఖ్ అని హాజరైన వారు కీర్తించారు.ఈ గౌరవం నా ఒక్కరికే కాదు, స్వర్గస్థులైన నా తల్లిదండ్రులు, నా బంధు మిత్రులు, నా సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలందరికీ చెందింది అని డా. అతీఖ్ అహ్మద్ ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక నా శిష్యులలో ఎందరో విద్యార్థులు తాము ఉన్న స్థితి నుండి ఎంతో ఉన్నత స్థితికి చేరుకొని పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. నా విద్యార్థులే నా బలం బలగం, నా ఆస్తి, వారే నా సర్వస్వం" అని ఆయన గర్వంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, సేవాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# పరామర్శించిన జిల్లెల ఆదిత్య రెడ్డి

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ 7 :**

వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, మాజీ కౌన్సిలర్ కదిరే జంపన్న తల్లి కదిరే నాగమ్మ చనిపోయిన విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరం ఆ బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియాకో కోఆర్డినేటర్ గడ్డం వినోద్ యాదవ్, వనపర్తి మండల్ ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కురిక్యాల శివారులో రోడ్డు ప్రమాదం





- **రోడ్డు సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం..!**

**జనం పవర్, గంగాధర సెప్టెంబర్ 7:**

గంగాధర మండలం కురిక్యాల గ్రామ శివారులో శనివారం లారీ అదుపుతప్పి కాలువ బ్రిడ్జిని ఢీకొట్టిన ఘటన స్థానికులను కలవరపరిచింది. స్టీరింగ్ రాడ్ విరగడంతో పాటు, లారీ ఓవర్‌లోడ్‌గా ఉండటం కూడా ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదృష్టవశాత్తూ ఎవరికి గాయాలు కాలేదు. రహదారిపై నిలిచిపోయిన లారీ కారణంగా వేగంగా వస్తున్న వాహనాలు ఢీకొట్టే ప్రమాదం ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, లారీ వెనుక నెంబర్ ప్లేట్ కనిపించకపోవడం, వాహనానికి సరైన ఫిట్‌నెస్ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. కరీంనగర్-హుజూరాబాద్ రహదారి సన్నగా ఉండటం, దానిపై హెవీ లారీలు, బస్సులు అతివేగంగా నడవడం ఇప్పటికే ఎన్నో ప్రమాదాలకు దారి తీస్తోంది. ఓవర్ టేక్ చేసే సమయంలో చిన్న వాహనాలు బిక్కుబిక్కుమంటూ రోడ్డు దిగి ఆగాల్సి వస్తోంది. ప్రజల ప్రాణాలు ప్రతిరోజూ ప్రమాదంలో పడుతున్నాయి. ప్రభుత్వం ఈ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించేందుకు అనుమతి ఇచ్చినా ఇప్పటికీ పనులు మొదలుకాలేదు. "ఇంకా ఎన్ని రోజులకు ఈ రహదారికి భాగ్యం కలుగుతుంది?" అనే ప్రశ్న ప్రజల్లో మార్మోగుతోంది. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే, ఈ రహదారి శాపంగా మారే ప్రమాదం తప్పదని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# డ్రగ్స్ మాఫియా ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలి : డి వై ఎఫ్ ఐ




**జనం పవర్, సిద్దిపేట, సెప్టెంబర్:07**

డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుకుందాం సిద్దిపేటలో.. డ్రగ్స్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని. డి వై ఎఫ్ ఐ, జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందనీ స్థానిక జిల్లా కార్యాలయం లో. డి వై ఎఫ్ ఐ, సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ ఏరులై పారుతుంది దీనిపై ప్రభుత్వాలు అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు దీనిని. డి వై ఎఫ్ ఐ. తీవ్రంగా ఖండిస్తుంది రెండు రోజుల క్రితం చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలో డ్రగ్స్ ముఠా బయటపడింది దాదాపు 12 వేల కోట్ల విలువగల ప్రమాదకరమైన డ్రగ్స్ ను స్వాధీనం చేసుకొని 13 మందిపై కేసు నమోదు చేశారు, ఈ డ్రగ్స్ రాకెట్ కు సంబంధించిన నిందితులందరినీ పట్టుకొని కఠినంగా శిక్షించాలని తెలిపారు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మద్యానికి గంజాయి కి బానిసలు కావద్దని కోరారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే క్యాంపియన్ చేసి ప్రజలను చైతన్యం చేయాలని అధికారులకు తెలిపారు, రేపులు, మర్డర్లు, అత్యాచారాలు, కిడ్నాపులు, నిరుద్యోగం, అప్పులవడం, ఆత్మహత్య లు అన్నిటికీ మూల కారణం కేవలం డ్రగ్స్ (మత్తు) మాత్రమే అని తెలిపారు. తెలంగాణను డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండె పవన్ కళ్యాణ్, సంతోష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భీరాంగూడ వినాయక నవరాత్రి ఉత్సవాలు

**జనం పవర్, పటాన్చెరు, సెప్టెంబర్ 08:**

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని భీరాంగూడ గుట్ట వద్ద శనివారం వినాయక నవరాత్రి నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తొమ్మిది రోజుల పాటు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో గణపతిని పూజించి, వివిధ హోమాలు, ఆరతులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం రాత్రి గణపతి శోభాయాత్రను జాతర వాతావరణంలో ప్రారంభించి, నిమజ్జనంతో విజయవంతంగా ముగించారు. ఈ సందర్భంగా భక్తుల ఉత్సాహం ఉరకలెత్తింది. గణపతి శోభాయాత్రలో భక్తులు బాణాసంచా పేల్చుతూ, డప్పులు, డీజేలు, నృత్యాలతో పాల్గొని వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు ఉత్సవంలో చురుకుగా పాల్గొన్నారు. శశిదర్ రెడ్డి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల చివరి రోజు నిర్వహించిన లడ్డు వేలం పాటలో భక్తుల పోటీ బిడ్లతో ఉత్సాహం నెలకొంది. చివరికి కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ రూ.4,60,000లకు గణపతి లడ్డును కైవసం చేసుకున్నారు. వేలం పాటలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వివిధ సంఘాలు కూడా ఈ వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో భాగస్వాములై విజయవంతం చేశారు.

# ప్రధాన రహదారులు గుంతలమయం

● లక్ష్మీపురం రహదారి - వాహనదారులకు మృత్యుపాశం ● కమాన్‌పూర్-పెంచికల్‌పేట్-గోదావరిఖని రహదారి అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం

(జనం పవర్, పెద్దపల్లి ప్రతినిధి)
పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం ప్రజలు దశాబ్దాలుగా రహదారి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెంచికల్‌పేట్-లక్ష్మీపురం-ఎఫ్‌సిఐ గేట్ వరకు దాదాపు రెండు కిలోమీటర్ల పొడవునా రహదారి పూర్తిగా దెబ్బతిన్నది.గుంతలు,కంకరలతో నిండిపోయిన ఈ రహదారి వాహనదారులకు ముప్పుగా మారింది.ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా, తరచూ గుంతల్లో జారి ప్రమాదాలు జరుగుతు న్నాయి. పలువురు గాయాలతో ఆసుపత్రి పాలు కావడం స్థానికుల ఆగ్రహానికి కారణమైంది.ఈ దురవస్థకు ప్రధాన కారణాల్లో ఆర్‌ఎఫ్‌సిఎల్ సంస్థ పునరుద్ధరణ పనుల కోసం తెచ్చే భారీ వాహనాలు,బొగ్గు,ఇసుక,మట్టి రవాణా లారీల అధిక రాకపోకలు ముఖ్యమని గ్రామస్థులు పేర్కొన్నారు. అతిభారీ లోడుతో ప్రయాణించే ఈ లారీల వల్ల రహదారిపై పొర పూర్తిగా చెదిరి గుంతలుగా మారిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో సమస్య మరింత తీవ్రమవుతోంది. స్ట్రీట్ లైట్లు లేకపోవడంతో చీకట్లో వాహనదారులు, పాదచారులు భయంతో ప్రయాణిస్తున్నారు. తరచూ చిన్న వాహనాలు ప్రమాదాల్లో పడుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఇదే కాకుండా రహదారి పక్కనే మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా చెత్తను పారేయడం, సెప్టింగ్ ట్యాంకుల వ్యర్థాలను వదలడం మరో పెద్ద సమస్యగా మారింది.దుర్వాసనతో పాటు వ్యాధులు వ్యాపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రహదారి పునరుద్ధరణ, గుంతల మరమ్మత్తులు,స్ట్రీట్ లైట్లు ఏర్పాటు,చెత్త పారవేయడాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.సమస్యలపై వెంటనే స్పందించకపోతే పెద్ద





ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

**అభివృద్ధికి నోచుకోని**
**కమాన్‌పూర్-పెంచికల్‌పేట్-గోదావరిఖని రహదారి**

కమాన్‌పూర్ నుండి బుర్రకాయపల్లి మీదుగా పెంచికల్ పేట్,గోదావరిఖని వెళ్లే రహదారి దశాబ్దాలుగా మరమ్మతులు లేక తీవ్రంగా దెబ్బతిన్నది.గుంతలు, కంకరలతో నిండిపోయిన ఈరహదారి వర్షాకాలంలో బురదమయమై వాహనాలు కదలనంత స్థితి ఏర్పడుతోంది. గుంతల్లో వాహనాలు ఇరుక్కుపోవడం, తరచూ ప్రమాదాలు జరగడం స్థానికులకు భయానకంగా మారింది. సింగరేణి కార్మికులు, వృత్తిరీత్యా ఇతర పనులకు వెళ్లే ప్రజలు ప్రతిరోజూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే పరిస్థితి పెంచికల్‌పేట్ నుండి రైల్వేగేట్ మీదుగా గోదావరిఖని వెళ్లే రహదారిలోనూ కొనసాగుతోంది. ఈ రహదారి ఏళ్లుగా మరమ్మతులు లేకపోవడంతో పరిస్థితి మరింత అధ్వానమైంది. వర్షాకాలంలో బురద, ఎండకాలంలో దుమ్ముతో వాహనదారులు, స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్ బస్సులు ఈ మార్గంలో నడవకపోవడంతో తల్లిదండ్రులే తమ పిల్లలను స్వయంగా స్కూల్‌కు తీసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. రాత్రివేళల్లో గుంతలు కనిపించక తరచూ ప్రమాదాలు జరగడం ప్రజల్లో భయం పెంచుతోంది. సింగరేణి ప్రాంతంలో భాగమైనా ప్రాథమిక వసతులు అందకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా పరిష్కారం రాకపోవడంతో "ఎంతకాలం ఈ రహదారులనే శాపంగా మోసుకోవాలి?" అని మండిపడుతున్నారు.

### మా రోడ్లు బాగుపడవు



కొన్ని సంవత్సరాలుగా మా పరిస్థితి ఇదే. ఎన్ని సంవత్సరాలైనా మా రోడ్లు బాగుపడవు, ప్రతి రోజు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది. ఈ ప్రభుత్వంలో నైనా రోడ్లు పడతాయేమో చూడాలి.

**అట్ల ధర్మయ్య, లక్ష్మీపురం.**

### భరించలేని దుర్వాసన



చెత్త,వ్యర్థాలు రోడ్డుపక్కన వేయడంతో దుర్వాసన భరించలేని స్థాయికి చేరింది. సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదు.

**సి.ఎచ్. సతీష్, లక్ష్మీపురం.**

### స్కూల్ బస్సులు రావడం లేదు



ఏ పాఠశాల యాజమాన్యం కూడా ఈ మార్గంలో బస్సులు నడపడానికి ముందుకు రావడం లేదు."ఈ రూట్‌లోకి వస్తే మా బస్సులు పాడై పోతాయి"అని స్కూల్ యాజమాన్యాలు స్పష్టంగా చెబుతున్నారు.

**అనవేన రవి, పెంచికల్ పెట్.**

# గోదావరి తీరాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

## ఆవేదన చెందుతున్న మత్స్యకారులు

(జనం పవర్, పెద్దపల్లి ప్రతినిధి )
గోదావరి నది పరివాహక ప్రాంతం నేడు మృత్యకారుల ఆవేదనతో రోదిస్తోంది. ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం వరకు నిర్మించిన సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ వంటి ప్రాజెక్టులు ప్రజలకు ఆశల దీపమై వెలగాల్సింది పోయి, నీరు నిల్వ చేయని గేట్ల వల్ల ప్రజల బతుకుల దీపాన్నే ఆర్పేసింది.ఒకప్పుడు రోజుకు 500 నుండి 1000 రూపాయలు సంపాదించి, సీజన్లో లక్షల ఆదాయం కూడబెట్టిన మత్స్యకారులు, నేడు ఆకలి కడుపుతో రోడ్లపై పడిపోవడం,పరిపాలన వైఫల్యానికి ప్రతీక. నదిలో నీరు లేక, చేపలు కనుమరుగైపోవడం మత్స్యకారుల వృత్తినే కాదు, వారి గౌరవాన్నీ మట్టిపాలు చేసింది. వందలాది కుటుంబాలు తమ పూర్వీకుల వారసత్వ వృత్తిని వదిలి, వలస కూలీలుగా అల్లాడే స్థితికి చేరాయి. ఒకప్పుడు ఆశలు నింపిన వలలు ఇప్పుడు ఖాళీగా మిగిలి, మృత్యకారుల కళ్లలో కన్నీటి తడిని మిగిల్చాయి. ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ "వర్షాకాలం ఉన్నా నీరు నిల్వ చేయకపోవడం, జల సంరక్షణలో పరాజయం కాదు ఏమిటి?" అని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ప్రాజెక్టులు, ప్రజల ప్రాణాధారాన్ని రక్షించడంలో విఫలమైతే, ఆ





నిర్మాణాల అర్థమేంటి? ఎన్నికల వాగ్దానాల్లో బంగారు భవిష్యత్తు చూపించిన పాలకులు, నేడు మృత్యకారుల ఆకలి కేకలు విననట్లుగా మౌనంగా కూర్చోవడం మరింత బాధాకరం. మృత్యకారుల సంఘాలు, గ్రామస్థులు ముక్కుసూటిగా చెబుతున్నారు "బ్యారేజీలలో నీరు నిల్వ చేసి చేపల వృత్తిని కాపాడకపోతే, వేలాది కుటుంబాల బతుకులు అగాధంలో పడిపోతాయి". కానీ అధికారులకు వినిపిస్తున్నది కేవలం రాజకీయ శబ్దాలే, ప్రజల గుండెల్లోంచి బయలు దేరిన కన్నీటి కేకలు కాదు. పాలనలోని ఈ నిర్లక్ష్యం, నదిని ఎండబెట్టి, మానవ జీవితాలను నాశనం చేయడం వలస తప్ప మరే మార్గం మిగల్చకపోవడం భయంకరం.
ఇక్కడ ప్రశ్న చాలా ఘాటుగా నిలుస్తోంది ప్రజల బతుకులను కాపాడటంలో విఫలమైన ప్రభుత్వం, "ప్రజా సంక్షేమం" అనే పదాన్ని ఉపయోగించే హక్కు కలిగిందా? నీటి నిర్వహణలోని విపరీతాలు మృత్యకారుల వృత్తిని గాలిలో కలిపి, రైతుల పంటలను పాడుచేస్తున్నప్పుడు, ఈ వైఫల్యాలకు జవాబు చెప్పేది ఎవరు? ఒకప్పుడు ఆశలతో కళకళలాడిన గోదావరి, నేడు కన్నీటి ప్రవాహమై మారడం పాలనా పతనానికి అద్దం పట్టడం కాదా? అది రాష్ట్ర పరిపాలనలోని నిర్లక్ష్యానికి బలమైన సాక్ష్యం. ఈఆవేదనను పసిగట్టని ప్రభుత్వం, రేపటి తరాలకు ఏమి మిగులుస్తుంది? నది ఎండిపోయినా, చేపలు కనుమరుగైనా, ప్రజల ఆశలు చిగురించకపోయినా అధికారుల కుర్చీలు మాత్రం బిగుసుకొని ఉండడం ప్రజాస్వామ్యానికి అవమానం.

# రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి

## రజక సంఘం నాయకులు మల్లేష్ కుమార్,పూసల సంపత్

**జనం పవర్, తిమ్మాపూర్,సెప్టెంబర్ 7:** రజక వృత్తిదారుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని జాతీయ రజక సంఘం కోఆర్డినేటర్ మల్లేష్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు పూసల సంపత్,జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్‌లు అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన మండల రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జిల్లాలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి నియోజక వర్గంలో రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళుతామని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామంలోని రజక వృత్తిదారులు సొసైటీలు ఏర్పాటు చేసుకొని సంఘం బలోపేతానికి కృషి చేయాలని,రజక యువతి, యువకులు





వృత్తి విద్యా కోర్సులతో పాటు, ఉన్నత విద్యను అభ్యసించే దిశగా చదువుకోని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాజి విస్ ఎంపీపీ పొన్నాల సంపత్, కొత్తకొండ శ్రీనివాస్, బూత్కూరి శివ,పైడిపల్లి రాజయ్య, రామడుగు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### వరద కాలువ సమస్యను పరిష్కరించడంలో
## మున్సిపల్ అధికారులు విఫలం



**జనం పవర్, జమ్మికుంట, సెప్టెంబర్ 7:** జమ్మికుంట మున్సిపాలిటీ ఎనిమిదో వార్డ్ లోని అంబేద్కర్ కాలనీ మురుగు కాలువ, ఆదివారం కురిసిన చిన్న వర్షానికే వరద ప్రవాహం పెరిగి స్థానికులకు ఇబ్బందిగా మారిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, నాయకులు తెలిపారు. మున్సిపల్ అధికారులు ఇంటి పన్నులు,నల్ల పన్నులు ముందస్తుగానే ముక్కు పిండి వసూలు చేసినా ఆ నిధులు అభివృద్ధి పనులకు ఖర్చు చేయడానికి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.ఇంటి పన్నుల వసూలులో జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని గొప్పలు చెప్పిన, మునిసిపల్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నుండి మూడు కోట్ల రూపాయలు స్పెషల్ గ్రాంట్ నిధులు వచ్చినప్పటికీ ఎందుకు వరద ముంపు ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేయడం లేదని పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,బచ్చు శివ, గిరవేన విజేందర్,ఉడుగుల మహేందర్,వేముల జగన్,ఎగ్గని చందు,ఆకుల పోషయ్య,మ్యాదరి శంకర్,సిరియాల విజయ్,కాలనీ ప్రజలు కనుమల లక్ష్మి,సులోచన,అశ్విని, భోగం లక్ష్మి, ఓదేన్న, శోభ, విమల, లచ్చమ్మ పాల్గొన్నారు.

### కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్
## కార్మికులకు పని భద్రత కల్పించాలి




**జనం పవర్, రామగుండం, సెప్టెంబర్ 7:** కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు పని భద్రత కల్పించాలి, చట్టబద్ధ హక్కులు వర్తింపజేయాలని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్‌టియు రాష్ట్రసదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ ప్రారంభోపన్యాసం చేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఎఫ్‌టియు జాతీయనాయకుడు కర్ణాటకలో ప్రముఖ న్యాయవాది కామ్రేడ్ బాలన్ మాట్లాడుతూ అక్టోబర్ 6న జిల్లా కలెక్టరేట్స్ వద్ద ఆందోళనలను చేపట్టాలని,దేశంలో ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఔట్సోర్సింగ్ కార్మికులకు పని భద్రత అపాయింట్మెంట్ నుండి రిటైర్డ్ అయ్యే వరకు పని భద్రత లేదని పర్మనెంట్ కార్మికులు పొందే చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు లేవన్నారు. ఇలాంటి పరిస్థితులలో కార్మిక వర్గ పోరాటాలతో మాత్రమే మన హక్కులు సౌకర్యాలు వేతనాలు సాధించ బడుతాయనీ అందుకోసం కార్మిక వర్గం బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐకృష్ణ అధ్యక్షత వహించగా ఐఎఫ్‌టీయు జాతీయ ప్రధాన కార్యదర్శి టీ శ్రీనివాస్, జాతీయ నాయకులు కామ్రేడ్ ప్రతాప్ (ఒడిస్సా) కామ్రేడ్ భారతి జాతీయ నాయకురాలు ఆంధ్రప్రదేశ్ ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వివిధ రంగాల్లో ఐఎఫ్టియు అనుబంధ సంఘాలుగా పనిచేస్తున్న నాయకులు వెంకన్న (సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) కామ్రేడ్ బ్రహ్మం వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ వై గీత జి నాగయ్య అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ దాసు కామ్రేడ్ శివ బాబు అధ్యక్ష కార్యదర్శులు (గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్) పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్, రాష్ట్రం నలుమూలల నుండి వివిధ రంగాల అనుబంధ సంఘాల కార్మికులు పాల్గొన్నారు

## విద్యా వాలంటీర్లను నియమించండి

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఎస్టీయు యూనియన్ వినతి



**జనం పవర్, జగిత్యాల, సెప్టెంబర్ 7:** స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులతో ప్రాథమిక పాఠశాలలో చాలా ఎస్జీటీ పోస్టులు ఖాళీ అయ్యాయని, వాటిని తాత్కాలికంగా వెంటనే స్థానిక అర్హత గల విద్యావంతులను విద్యావాలంటీర్లుగా నియమించి భర్తీ చేసే విధంగా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు ) జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. మచ్చశంకర్ , బైరం హరికిరణ్ మాట్లాడుతూ..ఉన్నత విద్యారంగానికి ప్రాథ మిక పాఠశాలలు మూలం కాబట్టి ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి పరిగణనలోకి తీసుకోకుండా 50 మంది విద్యార్థులు దాటిన ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక హెడ్మాస్టర్, ఐదుగురు సబ్జెక్టు టీచర్లను నియమించాలన్నారు. వీలుకాని పక్షంలో అన్ని ప్రాథమిక పా ఠశాలల్లో అన్ని సబ్జెక్టు టీచర్లు ఉండే విధంగా స్థానిక విద్యా వాలంటీర్లతో నైనా భర్తీ చే యాలని వారు కోరారు. ఇటీవల జరిగిన పదోన్నతులలో జాయిన్ కాకుండా మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ పోస్టులను తర్వాతి అర్హత గల వారికి వెంటనే పదోన్నతి ప్రక్రియ చేపట్టి భర్తీ చేయాలన్నారు. రానున్న నాలుగైదు సంవత్సరాలలో ఉపాధ్యా యులను వారి వారి స్వంత జిల్లాలకు పంపేలా శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వారితో రాష్ట్ర కార్యదర్శి పాలేపు శివరామకృష్ణ ఉన్నారు.

# ప్రభుత్వ సంపద దర్జాగా లూటీ..!

❍ గుట్టలను మింగేస్తున్న దొంగల ముఠా ❍ భారీ యంత్రాలు పెట్టి తవ్వకాలు ❍ మాఫియా ముఠాకి సొమ్ము సర్కార్‌కు నష్టం ❍ పట్టించుకోని అధికార యంత్రాంగం

**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 7:**డబ్బును సులువుగా సంపాదించాలనే లక్ష్యంతో కొందరు ముఠాగా ఏర్పడి అడ్డదారులు తొక్కుతున్నారు.. ఇటు ప్రభుత్వ భూములను ఆక్రమించడం అటు పర్యావరణ పరిరక్షణతో కూడుకున్న గుట్టలను మింగేస్తున్నారు.. మాఫియా ముఠాకు కొందరు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడం మూలంగానే ముఠా రెచ్చి పోతున్నట్లుగా ప్రచారం లేకపోలేదు.. ఏది ఏమైనప్పటికీ మాఫియా ముఠాకు చీకటి దందా కలిసి రావడం సొమ్ము చేసుకోవడం పరిపాటిగా మారింది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న పచ్చని గుట్టలను కొందరు సిండికేట్‌గా ఏర్పడి యదేచ్చగా కొల్లగొడుతున్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని కారుకొండ హేమ చంద్రపురం శేషగిరినగర్ గ్రామపంచాయతీ సమీపంలో సంపదతో కూడుకున్న గుట్టలు ఉండగా ఆ గుట్టలను గుట్కాయ స్వాహా చేస్తున్నారు. గుట్టలను కూల్చడానికి పెద్ద పెద్ద జెసిబి యంత్రాలను



ఏర్పాటు చేస్తున్నారు. ఆ యంత్రాలతో లోతుగా తవ్వకాల జరిపిఅందులో నుండి వచ్చే భూగర్భ సంపదను రాత్రి సమ యంలో ట్రాక్టర్ల ద్వారాతరలిస్తూ ఆదాయాన్ని గడిస్తున్నా రు. అనుమతులు లేకుండా గుట్టలను తవ్వడం కానీ గుట్టలపై ఉన్న చెట్లను నరకడం కానీ చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ వాటికి తూట్లు పొడుస్తూ సంపదను దర్జాగా దోచేస్తున్నారు. ఇటీవల కాలంలో కారుకొండ గుట్టను తవ్వి అందులో నుండి వచ్చిన పునా దిరాయిని వేలరూపాయలకు అమ్ముకున్న మాఫియా ముఠా స్వేచ్ఛగా మార్కెట్లోకి సంచ రిస్తున్న పరిస్థితి నెలకొంది. తాజాగా శేషగిరి నగర్ గ్రామ పంచాయతీ హేమ చంద్రపురం బైపాస్ రోడ్డు పక్కన ఉన్న మరో గుట్టను కూడా రాత్రి సమయంలో యంత్రం ద్వారా తవ్వకాలు జరిపి ట్రాక్టర్లు ఎడ్లబండ్ల ద్వారా దర్జాగా తరలించుకుపోతున్నారు. ఈ విషయంపై కొందరు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం. గుట్ట సంపదనను కాపాడండి..

హేమచంద్రపురం బైపాస్ రోడ్డు పక్కన ఆకర్షణయంతో కనిపించే గుట్ట సంపదను దొంగల రాజ్యం ముఠాదోచుకుంటుందని దీనికి మైనింగ్ రెవెన్యూ విభాగం వారు అడ్డు కట్ట వేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమి తి (తుడుం దెబ్బ) జిల్లా అధ్యక్షులు కడప కోటేశ్వర రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంపదను మాఫియాముఠా లూటీ చేస్తున్న సంబంధిత శాఖల వారు స్పందించకపోవడం విచారక రమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించ డంలో నిఘా విభాగంవారు పూర్తిగా విఫలమ య్యారని విమర్శించారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి ఆకర్షణీయంగా కనిపించే గుట్టలను అంధకారంగా మారుస్తున్న మాఫి యా ము ఠా పై చర్యలు తీసుకోవాలని సనప కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిక



**జనం పవర్ బుగ్గారం సెప్టెంబర్ 7:** బుగ్గారం మండలానికి చెందిన బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానికంగా కాంగ్రెస్ పార్టీ బలపడుతున్న తరుణంలో వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై చేరారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారిని పార్టీ కండువాకప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గానికి ఘన సన్మానం

**జనం పవర్,జగిత్యాల సెప్టెంబర్ 7:** జగిత్యాల పట్టణంలోని మదీనా గెస్ట్ హౌస్‌లో ఆదివారం అమారత్ మిల్లత్ ఈ ఇస్లామియా ఎడ్యుకేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెరిటోరి యస్ అవార్డ్స్ కార్య క్రమంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ ఇమ్రాన్. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎన్నం కిషన్ రెడ్డి. జిల్లాఉపాధ్యక్షుడు రేణికుంట శ్రీనివాస్. జిల్లాఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముద లింగా రెడ్డి. జిల్లాకార్యనిర్వాహక సభ్యుడు డాక్టర్ అజామ్. జిల్లా ఈసీ సభ్యుడు దూడ జీవన్ లను శాలువాలతో



సన్మానించి, మిల్లత్ మెరిటోరి యస్ అవార్డ్స్ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఏడ్యుకేషన్ కమిటీ అధ్యక్షుడు యం.ఏ.బారి. సెక్రటరీ మంజూర్. మునిమోద్దీన్, మసి ఒద్దీన్, అఫ్సర్, పట్వారి సాజీద్, అఖిల్, ఒద్దీన్ జావిద్, ఆదిల్ పటేల్, సజిల్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులే భవిష్యత్ నిర్మాతలు



**హనుమకొండ చౌరస్తా,సెప్టెంబర్ 7:** చిన్నారులే భవిష్యత్ నిర్మాతలని.. చిట్టి చేతులు గొప్ప మార్పులో భాగమ య్యాయని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మడిపెల్లికి చెందిన చిన్నారులు మట్టి వినాయక విగ్రహాన్ని సొంతంగా తయారు చేసి గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రతిష్టించగా విద్యార్థుల్లోని పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తిని ఆయన మెచ్చుకు న్నారు. ఆదివారం వడ్డేపల్లిలోని వినయ్‌భాస్కర్ ఇంటికి వారిని పిలిపించి అభినందిం చారు. ఆ చిన్నారులతో ముచ్చటించారు. చిన్నారుల్లోనిసామాజిక స్పృహను మెచ్చు కున్నారు. చిన్నారులకు బహుమతిగా జామెట్రి బాక్స్‌లు, బిస్కెట్ ప్యాకెట్, చాక్లెట్స్ అందించారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పర్యా వరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థి దశలోనే చిన్నారులకు సామాజిక బాధ్యత విషయాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు అక్షిత, వశిష్ట, అనుశ్వి, విశ్వాన్, ఆదిత్య, శ్రీహర్ష, కీర్తి, రోహిత్, సాయిశరణ్య, సాత్విక్, రుత్విక్, సాయిదీప్, సహస్ర, నాయకులు రఘు, ప్రవీణ్, నవీన్, రంజిత్, అనిల్ ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**కారేపల్లి,సెప్టెంబర్ 7 :** ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి)మండలం నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బానోత్ శామ్ లాల్, బానోత్ సీతారాములును వైరా మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రావతి ఆదివారం ఖమ్మం పట్టణంలోని ఆమె నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది తమ వృత్తికి వన్నె తెచ్చి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్, జిల్లా అధ్యక్షులు మంగ్య నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, శ్యామ్ లాల్, లింగ, రాందాస్, కిషన్ రాథోడ్, రాంజీ, శ్రీను, సీతారాములు, కిషన్, చిరంజీవి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికుడి మృతిపై కేటీఆర్ ఆరా.

- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

**ములుగు:** ములుగుమున్సిపాలిటీలో పనిచేస్తూ పెండింగ్ వేతనం రాకపోవడంతో కార్మికుడు మైదం మహేశ్ పురుగుల మందు తాగి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కార్మికుడి మృతిపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరాతీశారు. ఈ మేరకు రెడ్‌కో మాజీ చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం మాధవ రావుపల్లిలోని మృతుని ఇంటికి చేరుకొని పరామర్శిం చారు. విషయాన్ని కేటీఆర్‌కు ఫోన్‌లో తెలి యజేయగా కేటీఆర్ మృతుని తల్లితో మాట్లాడి మైదం మహేశ్ చనిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు మృతుని తల్లి కేటీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ.. గత 6 నెలలుగా వేతనం రాకపోవడంతో మన స్థాపం చెంది మృతి చెందాడని తెలియజేశారు. తన కొడుకుకు నలుగురు ఆడపిల్లలు ఉన్నారని, గతంలో ఒక పాపకు జ్వరం వస్తే కూడా జీతం రాకపోవడంతో.. పైసల కోసం తిప్పలు పడితే ఒక రెండు వేలు మాత్రమే ఇచ్చారని, ఆ సమయంలో అవి సరిపోక బిడ్డ చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలులగా జీతం పైసలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ స్మశానంలో పనిచేయించారని, ఇంట్లో భార్య పిల్లలు, తిండి టికాన లేక అవస్థలు పడ్డారని వాపోయింది. కొన్ని రోజుల క్రితం మరో బిడ్డకు జ్వరం వస్తే బయట రెండు వేల రూపాయలు బాకీ తెచ్చి దవాఖానలో చూపించాడని తెలిపింది. జీతం కోసం తిరిగి తిరిగి బాధకు గురైన నా కొడుకు మున్సిపాలిటీ వాళ్లు స్మశాన వాటిక కోసం ఇచ్చిన గడ్డి మందును తాగి చనిపోయాడని తెలిపింది. దీంతో కేటీఆర్ మనసు చలించిపోయి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేసీఆర్ తరపు నముగ్గురు ఆడబిడ్డలను ఆదు కుంటామని, పార్టీ తరపున పిల్లల పేర్లపై ఆర్థికసాయం అందిస్తామని చెప్పారు.

**అధైర్యపడొద్దు అండగా ఉంటా..**

రెండు రోజుల్లో సతీశ్‌రెడ్డితో సాయం అందిస్తారని అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. గతంలో ఇలాంటి ఇబ్బందులు ఉండేవా? అని కేటీఆర్ అడిగిన క్రమంలో మహేశ్ తల్లి గతంలో ఇలా జీతం కోసం ఇబ్బందులు పడలేదన్నారు. ఆరు నెలల నుండి తన కొడుకు చేసిన కష్టం, పైసల కోసం గోస పడ్డాడని తెలిపింది. అనంతరం మృతుని అన్న కుమార్తె మైదం జ్యోతి మహేశ్‌తో చనిపోయే ముందు ఎవరు లేని సమయంలో వచ్చి వీడియో తీయించుకున్నారని, నీళ్లు అనుకొని మందు తాగినట్లు చెప్పించారని సతీశ్‌రెడ్డి దృష్టికి తీసుకుకెళ్లింది.



## గుర్తు తెలియని వ్యక్తులు బైక్ అపరణ

- నిఘా నేత్రం సిసిటీవీ నామమాత్రమే
- రికార్డు కాని దృశాలు

**జనం పవర్, హనుమకొండ, సెప్టెంబర్ 7:** హనుమకొండలోని 53వ డివిజన్ నాయింనగర్, లష్కర్ సింగారంలో గత కొంత కాలంగా సిసిటీవీలు పనిచేయడం లేదు ఇవి పూర్తిగా లష్కర్ సింగారం నాయింనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహణ జరుపుతున్నారు .పూర్తిగా పని చేయడం లేదు ఎందుకు అంటే నిర్వహణ సరిగా చేయలేక ఇదే ప్రాతంలో గతంలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్ దొంగతనం జరిగిన వెంటనే పట్టించిన సిసి టీవీ,తేదీ 06-09-2025 శనివారం రోజున మధ్యాహ్నం సుమారు 12:00 నుండి 2:00 గంటల మధ్యలో ఇంటి ముందు ఉన్న పుల్సార్ టిజి 03-2978 గల బండిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు ఈ మేరకు బండి యాజమాని హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో అదే రోజు పిర్యాదు 3:00 పియంకి పిర్యాదు చేశారు. ఇంతలో సిసిటీవీ నిర్వాహకులను కలువగా అవిపని చేయడం లేదు అని చెప్పినారు. అసలే ఈ ప్రాంతంలో గంజాయి, మద్యం ప్రియులు ఎక్కువగా ఉంటారు కావున వెంటనే వాటిని పరశీలన చేసి వార్డు వాసులకు మేలు చేయాలని వేడుకొంటున్నారు.

## జంపన్నవాగులో ఈతకు వెళ్లి యువకుడి మృతి

**తాడ్వాయి, సెప్టెంబర్ 7 :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని జంపన్నవాగులోకి ఈతకు వెళ్లి కానుగంటి మనీశ్ (23) అనే యువకుడు మృతిచెందిన ఘటన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. స్థానికులు, మృతుడి స్నేహితుల కథనం ప్రకారం.. జనగామ జిల్లాకు చెందిన మనీశ్ తన స్నేహితుల తో కలిసి మేడారం సమ్మక్క,సారలమ్మ దర్శనానికి వచ్చారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం స్నేహితులతో కలిసి జంపన్నవాగులో ఈతకు వెళ్లారు. అందరూ వాగులోకి దిగగా మనీశ్ లోతు ఎక్కువ ఉన్న ప్రాంతానికి వెళ్లి అందులో మునిగి గల్లంతయ్యాడు. గమనించిన స్నేహితులు మనీశ్ కోసం గాలించగా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు, ఆర్డీఎఫ్ బృందానికి సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఆర్డీఎఫ్ బృందం మనీశ్ మృతదేహాన్ని గుర్తించి బయటకు తీసింది. మనీష్ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## మేడిగడ్డ బరాజ్ వద్ద పర్యాటకుల సందడి



**మహదేవపూర్(కాళేశ్వరం),సెప్టెంబర్ 7 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్ వద్ద ఆదివారం పర్యాటకులు సందడి చేశారు. బరాజ్ సందర్శన కోసం హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన పలువురు పర్యాటకులు తరలివచ్చారు. బరాజ్ అప్‌స్టీమ్, డౌన్‌స్టీమ్‌లను వీక్షించారు. కుటుంబసభ్యులతో కలిసి బరాజ్‌పై సెల్ఫీ దిగి సంబురపడ్డారు.

## భద్రాచలంలో రామాలయం మూసివేత



**భద్రాచలం :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవ స్థానంలో చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు రామాలయం తలుపులు మూసి వేశారు. తిరిగి ఆలయ పున: ప్రారంభించి సోమవారం ఉదయం 3 గంటలకు ఆలయం తెరిచి ఆలయం శుద్ధి, సుప్రభాతం, సంప్రోక్షణ, ఆరాధన,సేవాకాలం,నివేదన తర్వాత ఉదయం 7.30 గంటల తర్వాత భక్తుల్ని దర్శనానికి అనుమతిస్తారని ఆలయ వర్గాలు తెలిపాయి.

## లక్ష్మీ బరాజ్‌కు తగ్గుతున్న వరద



**మహదేవపూర్(కాళేశ్వరం),సెప్టెంబర్ 7 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అంతర్భాగమైన లక్ష్మీ (మేడిగడ్డ) బరాజ్‌కు వరద ప్రవాహం తగ్గుతున్నది. శనివారం బరాజ్ ఇన్‌ఫ్లో 5,39,200 క్యూసెక్కులు కాగా, ఆదివారం 4,51,920 క్యూసెక్కులకు తగ్గింది. బరాజ్‌లో మొత్తం 85 గేట్లు ఎత్తి అంతేమొత్తంలో నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు.బరాజ్ వద్ద గరిష్ఠ నీటి ప్రవాహం ఎత్తు సముద్ర మట్టానికి 100 మీటర్లు కాగా, ప్రస్తుత నీటి ప్రవాహం బరాజ్ రివర్ బెడ్ నుంచి 93.70 మీటర్ల ఎత్తులో ఉందని అధికారులు తెలిపారు. కాళేశ్వరంలో గోదావరి నది ప్రవాహం నిలకడగా, సుమారు 5.7మీటర్ల ఎత్తులో ఉందని తెలిపారు.

# పంచాయతీల అర్థిక బలోపేతంపై ప్రత్యేక దృష్టి..

## పల్లెల పాలనపై ప్రత్యేక దృష్టి కోసం సమర్ధ్ పంచాయత్ వెబ్ పోర్టల్




**జనం పవర్, భీమదేవరపల్లి, సెప్టెంబర్ 7:** పంచాయతీలను అర్థికంగా బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం సమర్ద్ పంచాయతీ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. డిజిటల్ వేదిక ద్వారా నేరుగా గ్రామపంచాయితీలను పర్యవేక్షించడమే కాక వాటి బలోపేతానికి అవసరమైన సూచనలు, సలహాలు అందించనుంది. తద్వారా పంచాయతీల అబివృద్ధికి బాటలు వేయనుంది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రెండు విధాలుగా అర్థిక వనరులు సమాకూరుతున్నాయి. పన్నులు, పన్నేతర ఆదాయం ద్వారా సాధారణ నిధి (జనరల్ ఫండ్) సమాకూరుతుంది. అలాగే జనాభా ప్రాతిపదికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆర్థిక సంఘం నిధులు అందుతున్నాయి. అయితే ప్రస్తుతం స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేకపోవడంతో ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. దీనితో పంచాయితీల నిర్వహణ, అభివృద్ధి, సిబ్బందికి వేతనాల చెల్లింపు తదితర అంశాల్లో నిధుల కొరత వేదిస్తోంది. కేవలం సాధారణ నిధితోనే సర్దుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్రం పంచాయతీలకు తాను అందజేస్తున్న నిధులను రాష్ట్రాలు ఇతర అవసరాలకు మళ్ళిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటన్నిటిని పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం తాను అందజేస్తున్న నిధులు నేరుగా పంచాయతీలకే చేరేలా చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. అందులో భాగంగానే సమర్ద్ పంచాయతీ వెబ్ పోర్టల్ ప్రారంభించింది. ఈ విధానాన్ని దేశంలోని ఛత్తిస్‌గడ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేస్తోంది. అక్కడ ఆదాయ వనరుల వృద్ధితో పాటు పన్నుల చెల్లింపులు మెరుగు కావడంతో దీన్ని అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పోర్టల్ ద్వారా గ్రామ పంచాయతీల వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయనే విషయాలను తెలుసుకోవడమే కాక వాటి ఆర్థిక బలోపేతానికి అనువైన చర్యలను కేంద్రం ప్రభుత్వం చేపట్టనుంది.

## ఎరువుల కోసం తప్పని తిప్పలు



**జనం పవర్, జన్నారం, సెప్టెంబర్ 7:** ఖరీప్ సాగుకు రైతులకు పెద్ద మొత్తంలో యూరియా అవసరం ఉంటుంది. ఇందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం యూరియా అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం రైతులు వారి రోజువారి పనులు వీడి ఎరువుల కోసం ప్రతిరోజు గంటల తరబడి వ్యవసాయ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఒక్కో రైతుకు సరిపడా యూరియా ఇవ్వకుండా కేవలం ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్నారు. ఒక్క బస్తా గురించి కూడా రైతులు రాత్రనకా, పగలనకా వానలో తడుస్తూ తిండి తిప్పలు మానేసి ఖాళీ కడుపుతో లైన్లో నిలబడి రోజుల తరబడి ఎదురు చూస్తున్నారు. దీంతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం కూడా ఇంతవరకు రాష్ట్రంలో మనుగడ సాధించలేదని కొందరు రైతులు ఆగ్రహంతో మాట్లాడుతున్నారు. దీనికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మూల్యం ఇప్పుడు చెల్లించుకోక తప్పదంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తమకు సరిపడా యూరి యాను అందించాలని జిల్లాలోని రైతులు కోరుతున్నారు.

## మన్మోహన్ సింగ్‌కు పీవి స్మారక అవార్డు ఇవ్వడం హర్షనీయం

### - కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొలిపాక శ్రీనివాస్



**జనం పవర్, బెల్లంపల్లి, సెప్టెంబర్ 7:** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు పీవీ స్మారక అవార్డు ప్రదానం చేయడంపై బెల్లంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. 2004 నుంచి 2014 వరకు భారత దేశంలో జాతీయ పార్టీ కాంగ్రెస్ ద్వారా ముఖ్యంగా గాంధేతర కుటుంబం నుంచి ప్రధానిగా మన్మోహన్ సింగ్ పరిపాలనపై పీవీ నంసింహా రావు మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా ఆయన భార్య గురు చరణ్ కౌర్‌కు ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యకుడు మాంటేక్ సింగ్ అహ్లువాలియా, మాజీ ఎడిటర్ శ్రీరామ చంద్ర మూర్తి, జయ ప్రకాష్ నారాయణలు అవార్డు ప్రదానం చేయడంపై అభినందనలు తెలిపారు.

## పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

**జనం పవర్, కరీంనగర్, సెప్టెంబర్ 7**: రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లకు వెంటనే పీఆర్సీని ప్రకటించాలని పీఆర్టియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు జాలి మహేందర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బొంగోని పరశురాం, ఊకంటి సంపతి కుమారి గంట్ల నరసింహారెడ్డి, సంధి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాలయాపన చేయడం వల్ల ప్రతి ఉద్యోగికి, పెన్షనర్లకు దాదాపు నెలకు పది వేల రూపాయలు నష్టపోతున్నారని, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా ఉద్యోగులకు ఇవ్వవలసిన పిఆర్సిని, డి.ఏ లను ఇవ్వవలసిందేనని, వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పి.ఆర్సి ని ప్రకటించి బకాయిలను విడుదల చేయాలని, ఐదు డీఏలు ప్రభుత్వం బాకీ ఉందని, మార్చి 24 నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంత వరకు పెన్షన్ డబ్బులు చెల్లించకపోవడం శోచ నీయమని, రియంబర్స్మెంట్ డబ్బులు సంవత్సరం అయినా రావడం లేదని, ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల అనేక సమస్యల పై వేసిన కమిటీ పరిష్కరించలేకపోతుందని వాపోయారు. రాష్ట్రంలోని అనేక సంఘాలతో ఏర్పడిన జేఏసీ ఇప్పటికైనా కళ్ళు తెరిచి పోరుబాట పట్టాలని, ఇటీవల పి.అర్టీ.యు ఆధ్వర్యంలో పెన్షన్ల విద్రోహ దినం సందర్భంగా ధర్నా చౌక్‌లో పెద్ద ఎత్తున జరిగిన ధర్నా కార్యక్రమంలో ఉద్యోగుల్లో ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత తెలియజేసిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఆర్థిక అంశాలపై చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరారు.

## 9న బీజేపీ నాయకుల సమావేశం



**జనం పవర్, జైపూర్, సెప్టెంబర్ 7:** మంచిర్యాలలో ఈ 9న స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీజేపీ నాయకుల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ జైపూర్ మండల అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మండలంలోని వేలాల గ్రామంలో పలువురి కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. 9న నిర్వహించే సమావేశానికి ప్రతి బీజేపీ కార్యకర్త పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామగిరి రాము, కోశాధికారి పెనుకుల శ్రీకాంత్, వేలాల గ్రామ అధ్యక్షులు ప్యాగ మొగిలి, ప్యాగ చందు, లవ్ కుమార్ ,చైతన్య, మల్లయ్య, మధు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు మేలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, సెప్టెంబర్ 7:** మధ్య మానేరు ప్రాజెక్ట్ నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులు 1550 మందికి ప్రత్యేక ప్యాకేజి కింద ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఆదివారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీదర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఇతర మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నారని వివరించారు. రూ.240 కోట్లతో ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇల్లు మంజూరు చేశామని వెల్లడించారు. ప్రత్యేక ప్యాకెజి కింద ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇళ్ళు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అందరికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల వయసు దాటిన వారి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కరి ంచేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్ నిర్మాణంలో నిర్వాసితులైన 9 గ్రామాలలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా 1,550 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశామని, ఒక్కో ఇంటికి ఐదు లక్షల చొప్పున లబ్ధి చేకూరనున్నదని తెలిపారు. గత మే మాసంలో దాదాపు 389, ప్రత్యేక కోటా కింద 950, ప్రస్తుతం 1550 తో కలిపి 2889 ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇది నిరంతర ప్రక్రియని స్పష్టం చేశారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం



**జనం పవర్, జన్నారం, సెప్టెంబర్ 7:** రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు తీసుకున్న జన్నారం మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు దాముక కమలాకర్‌ను ఆదివారం మండలంలోని శ్రీలంక కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి, వారిని ఉన్నతమైన స్థానాలకు చేర్చడంలో ఆయన కృషి చేశారన్నారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలను, కిష్టాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావడంలో ఆయన పాత్రను కాలనీవాసులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సాయంతో బోరు బావికి నూతన మోటార్ ఏర్పాటు



**జనం పవర్, జైపూర్, సెప్టెంబర్ 7:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట(కొత్తగూడెం)లో ఆదివారం బోరు బావికి నూతన మోటార్ అమర్చారు. మోటార్ పాడైపోయి రెండు నెలలు అవుతుంది. దీంతో గ్రామస్థులు పడుతున్న బాధలను గమనించి దాదలు ముందుకొచ్చారు. దూట రాజశేఖర్, ఆకుల రవి కుమార్, గుండా సురేష్, జిల్లాల శ్రీకాంత్ ముందుకొచ్చి నూతన మోటార్ పుంపు తెచ్చి అమర్చారు. ఈ కార్యక్రమం లో దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగ్గురు దొంగల అరెస్టు



**జనం పవర్, భైంసా, సెప్టెంబర్ 7:** నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్ పలు జిల్లా కేంద్రాల్లో వాహనాలను చోరీ చేస్తూ శనివారం సాయంత్రం భైంసా పట్టణంలో కూడా దొంగతనం చేసేందుకు ప్లాన్ చేస్తుండగా ముగ్గురు దొంగలను అఫ్జల్ ఖాన్, మహమ్మద్ అప్సర్, షేక్ తహిర్‌ను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు భైంసా పట్టణ సీఐ గోపీనాథ్ తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్టు చెప్పారు. దాదాపు ఇప్పటివరకు 60 వాహనాలను దొంగతనాలు చేసినట్టు వెల్లడించారు. ప్రస్తుతం వారి వద్ద నుంచి 3 ఆటోలు, బైకు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ గోపీనాథ్‌తో పాటు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## అడవి పంది మాంసం, నిందితుల పట్టివేత



**జనం పవర్, బెల్లంపల్లి: సెప్టెంబర్ 7:** ముందస్తు సమాచారం మేరకు బెల్లంపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో గాలింపు చర్యలు చేపట్టగా ఐదుగురు వ్యక్తుల వద్ద అడవి పంది మాంసం లభించినట్లు బెల్లంపల్లి అటవీ క్షేత్ర అధికారి పూర్ణచందర్ తెలిపారు. నిందితులు హేమంత్, ప్రవీణ్, వి.కిరణ్, జి.కిరణ్, అరుణ్‌లను దర్యాప్తు నిమిత్తం అడవి పంది మాంసాన్ని రేంజ్ ఆఫీసుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా అడవి జంతువులను వేటాడినా, చంపిన నేరమని చట్టపరమైన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో గౌరీ శంకర్, సెక్షన్ ఆఫీసర్లు శ్రీనివాస్, సువర్ణ, బీట్ ఆఫీసర్ గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**కోనరావుపేట, సెప్టెంబర్ 7:** మండలంలోని బావుసాయిపేటకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త చిగుర్ల దేవయ్య తల్లి ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను ఆదివారం ఆ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య తదితరులు ఉన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానం

**జనం పవర్, జగిత్యాల, సెప్టెంబర్ 7:** డా. సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లాలోని 60మంది ఉత్తమ ఉపాధ్యాయులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి,కలెక్టర్ సత్యప్రసాద్ చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయం లోని ఆడిటోరియంలో ఆదివారం జిల్లాకలెక్టర్ సత్యప్రసాద్ అధ్య క్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిపాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయు లందరికీ శుభాకాంక్షలు తెలిపారు.రోజు రోజుకూ, మారుతున్న కాలానికనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక, నైపుణ్యతతో విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేస్తారని వివరించారు. రాష్ట్రంలో జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుందన్నారు.ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేసిందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని, బదిలీలకు అవకాశం కల్పించిందని వివరించారు ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో అన్ని వర్గాల విద్యార్థులకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని వెల్లడించారు. అలాగే ఏటిసి సెంటర్లు మంజూరు చేసిందని దీంతో విద్యార్థులు యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యత అది పుచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులకు,సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన ధర్మపురి ప్రాంతానికి చెందిన గొల్లపల్లి గణేష్ ను సన్మానించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ 1962లో ఉపాధ్యాయ దినోత్సవ ప్రారంభించారు. భారత దేశ ఉప రాష్ట్రపతి డా. సర్వేపల్లి జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుని దేశంలోని, రాష్ట్రం లోని అత్యుత్తమ ఉపాధ్యాయులను ఎన్నుకుని పురస్కారాలు అందిజేశారు. గురువును గౌరవించుకోవడం అంటే జ్ఞానాన్ని గౌరవించుకోవడం అని తెలిపారు.తండ్రి ఆస్తులు అందిస్తే గురువు జ్ఞానన్ని అందిస్తారు.జ్ఞానంనీ సంపద అయితే విజయం నీ బానిస అవుతుంది అని అన్నారు. అనంతరం కెరీర్ గైడెన్స్ అనే పుస్తకం విద్యార్థుల భవిష్యత్‌కు పునాది రాయిల ఉపయోగపడుతుంది అని ప్రతి ఒక్క ఉపాద్యాయుడు ఈ పుస్తకాన్ని విద్యార్థులకు అందించాలని కోరారు.కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ డా సర్వేపల్లి అంకిత భావం, విలువలు, నైపుణ్యతను ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలి-జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికవ్వాలి. హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగించారని, బ్రిటిష్ ఇండియా లో నైట్ హుడ్ అవార్డు స్వీకరించారని గుర్తు చేశారు.భారతీయ సాంప్రదాయాలు, సంస్కృతి, విద్యావిధానం గొప్పదని తన రచనల్లో వివరించారని పేర్కొన్నారు. రాధాకృష్ణన్ భారత ఉపరాష్ట్రపతిగా సేవలందించారని గుర్తు చేశారు. ఆయన సేవా గుణం, ఉపాధ్యాయ వృత్తిలో అందించిన విలువైన సేవలు ఆయనను ఇప్పటికీ నిలిచిపోయేలా చేశాయని పేర్కొన్నారు. తనది మద్రాస్ రాష్ట్రమైన కూడా కలకత్తా ఇతర ప్రాంతాల్లో సేవలందించారని తెలిపారు. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని గుర్తు చేశారు. ఎక్కడ ఉన్నా కూడా పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు తాము బోధిస్తున్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలని, విద్యార్థులకు సులభమైన రీతిలో పాఠాలు బోధించాలనితెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా బోధించాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని కలెక్టర్ కోరారు.ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.లత, జిల్లా విద్యాధికారి కే. రాము, జిల్లా ప్రోగ్రాం అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, జిల్లా సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ అధికారులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల ఉచిత నిర్ధారణ శిబిరం

**జనం పవర్, జమ్మికుంట, సెప్టెంబర్ 7:** హుజురాబాద్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దివ్యాంగుల ఉచిత నిర్ధారణ శిబిరం సోమవారం ఇర్వహించను న్నారని, ఇందులో పద్దెనిమిది సంవత్సరాలలోపు దివ్యాంగుల బాల, బాలికలకు ఉచిత నిర్ధారణ పరీక్షలు చేసి అవసరమైన పరికరాలు అందజేస్తారు.కావున ఈ అవకాశాన్ని జమ్మికుంట విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోగలరని ఎంఇఓ హేమలత ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆపన్న హస్తానికి బల్మూరి భరోసా



**జనం పవర్,హుజురాబాద్ సెప్టెంబర్ 7:** హుజూరాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కన్న ప్రతాప్ గౌడ్ఇటీవల అనారోగ్యంతో మరణించగా స్థానిక హుజూరాబాద్ మండల యువజన కాంగ్రెస్ నాయకుల ద్వారా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ డా.బల్మూర్ వెంకట్ వారి కుటుంబానికి నాయకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని పంపించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి ఏళ్ల వేళలా అండగా ఉంటానని తెలిపారు .ఈ కార్యక్రమంలో,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఇమ్మడి దయాకర్, హుజురాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ ,హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి ,సందీప్ కాట్రపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ భిక్షపతి ,యువజన కాంగ్రెస్ నాయకులువిష్ణు,నాగరాజు,సురేందర్ ,అమర్ కాంగ్రెస్ నాయకులు ఓదేలు తదితరులు పాల్గొన్నారు

## గోల్డెన్ యూత్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**జనం పవర్ జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 7:** జగిత్యాల రూరల్ పొరండ్ల బాలపెల్లి గ్రామంలో గోల్డెన్ యూత్ సంఘం లో నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు ఆరుముల్ల వేణు , చౌటపెల్లి మహేష్ ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బొడ్డు రవి సహాయ కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, కోశాధికారి పడాల ప్రవీణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మద్రిపెల్లి మధు, వంగరి శ్రీనివాస్,చౌటపెల్లి ప్రభాకర్, ఆరుముల్ల శ్రీనివాస్, చౌటపెల్లి నరేష్, వేముల రాజశేఖర్, బుర్ర దేవయ్య, కొండూరి నరేష్, సంగ భూమేష్, బోరె ధర్మరాజు, మిట్టపెల్లి గణేష్, గాలిపెల్లి విజయ్, పల్లికొండ రాజశేఖర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం



**జనం పవర్, జగిత్యాల, సెప్టెంబర్ 7:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని ఎస్పీఅశోక్‌కుమార్ తెలిపారు. జిల్లాలో 3500 పైగా గణేష్ మండపాల నుండి విగ్రహాలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయబడ్డాయిని నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలు సహకారంతో సమన్వయంగా పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ అన్నారు.గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు. అదేవిధంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్స్ సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు.జిల్లా ప్రజలు, మండపాల నిర్వాహకుల సహకారం వల్ల గణేష్ ఉత్సవాలు,నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ సాఫీగా ముగిసిందని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో జరిగే పండుగలను ఇదే స్ఫూర్తితో జరుపుకోవాలని కోరారు.

## బతుకమ్మ కుంటను పరిశీలించిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి



**జనం పవర్, సారంగాపూర్, సెప్టెంబర్ 7:** సారంగాపూర్ మండల కేంద్రంలోని బతుకమ్మ కుంట అధిక వర్షాలతో డ్యామేజ్ అయిన విషయం తెలుసుకున్న మాజీమంత్రి జీవన్‌రెడ్డి ఆదివారం చెరువు మత్తడిని స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఫారెస్ట్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ.. డ్యామేజ్ అయిన మత్తడి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.ఫ్లడ్ డ్యామేజ్ అయినవాటి మరమ్మతులకు ప్రభుత్వం నిధులు సమకూరుస్తుందని తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మత్తడి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## గొప్ప కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి

### సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



**జనం పవర్, కరీంనగర్, సెప్టెంబర్ 7:** హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబుల పరిపాలన అంతం కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చిన మహోన్నతమైన కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి అని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కొనియాడారు. ఆదివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి 34 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. నారాయణ రెడ్డి చిత్రపటానికి పంజాల శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అగ్రనాయకుల్లో రావి నారాయణరెడ్డి ఒకరని, రావి నారాయణరెడ్డి ఆశయాలను,లక్ష్యాలను నాయకత్వం ముందుకు తీసుకెళ్లడానికి సీపీఐ శ్రేణులు కంకణ బదులు కావాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యా దవ్, పైడిపల్లి రాజు,న్యాలపట్లరాజు,బూడిద సదాశివ,శాఖ కార్యదర్శులు చెంచలమురళి, గామినేని సత్యం, నగునూ రి రమేష్, నాయకుల నల్లగొండ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**జనం పవర్,కమాన్‌పూర్ సెప్టెంబర్ 7:** కమాన్‌పూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొయ్యాడ సతీష్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ జీఎస్టీ విధానం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను సక్రమ పద్ధతిలో నడిపేలా మోడీ తీసుకున్న నిర్ణయాన్ని కొనియాడారు.గతంలో పన్ను విధానం అస్తవ్యస్తంగా ఉండగా, జీఎస్టీ అమలుతో సమగ్రమైన విధానం అమలులోకి వచ్చిందని,ముఖ్యంగా రెండు స్లాబులకు తగ్గించిన జీఎస్టీ రేట్లు పేద,మధ్యతరగతి వర్గాలకు మేలు చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము,సీనియర్ నాయకులు మట్ట శంకర్,జంగపల్లి అజయ్,మల్లారపు అరుణ్‌కుమార్,పంతకాని విశ్వతేజ, కొమ్ము శ్రీనివాస్,గట్టు శ్రీనివాస్,అగ్గి శ్రవణ్,మేదర్ లింగస్వామి,ఆసం శ్రీనివాస్,గొట్టె సంపత్,తుండ్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ బందోబస్తు మధ్య వినాయకుల తరలింపు



**జనం పవర్, ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 7:** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన ప్రశాంతంగా నిర్వహించారు. ఈసందర్భంగా గణేష్ నిమజ్జన ఉత్సవం రోడ్డు భద్రాచలం భాగంగా ప్రజలకు ఆలోచనలు అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎలాంటి జరగకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి పోలీస్ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపిస్తూ వినాయకులను ప్రశాంతంగా నిమజ్జనం చేయించారు.

## ఇండియన్ పోలీసు మెడల్ అందుకున్న ఏఎస్సై శ్రీనివాస్‌కు సన్మానం



**జనం పవర్, జగిత్యాల సెప్టెంబర్ 7:** అంబేద్కర్ విగ్రహానికి ఏఎస్సై శ్రీనివాస్, పూలమాలతో నివాళ్లు అర్పించి ఆయన సేవలను స్మరించారు. ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని ప్రతి ఆదివారం కార్యక్రమం నిర్వహిస్తున్నామని నల్లశ్యామ్ తెలిపారు. విధి నిర్వహణలో శ్రీనివాస్ సేవలకు గాను 2012లో స్టేట్ పోలీస్ సేవ పథకం, 2019 స్టేట్ పోలీస్ ఉత్తమ సేవ పథకం, 2025 ఇండియన్ పోలీస్ మెడల్ పథకాలు వరించాయని కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేని రవీందర్ రావు మనం జిల్లా స్థాపర్, కాయితి శ్రీమివాస్, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ల దేవయ్య ఎడిటర్ మట్టిపూలు, గంప రాజేంద,బొల్లం ప్రభాకర్, దాసరి లచ్చయ్య, పల్లె రవి, దాసండ్ల కమలాకర్, జవ్వాజి శంకర్, నల్ల సురేష్, కూర్మాచలం ఉమామహేష్, మల్లేపల్లి రాజేష్ ప్రవీణ్,ఉప్పులంచ శ్రీనివాస్ రిపోర్టర్ తెలంగాణ శక్తి, గోద జాన్, మానేరు సురేష్ 6 టివి రిపోర్టర్,జైపాలరెడ్డి,సుంకరపల్లి అశోక్, పాంపట్టి శ్రీధర్, శివసాయి, వెంకటరమణ, తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## ఉద్యోగ పదవీ విరమణ సన్మానం



**జనం పవర్, కరీంనగర్, సెప్టెంబర్ 7:** కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో, ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా 40 సంవత్సరాలు విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన చిక్కుడు రాజయ్యని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జే.ఏ.సీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్య క్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిక్కుడు రాజయ్య40 సంవత్సరాల పాటు నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో పని చేసి వృత్తినే దైవంగా భావించిన ఆదర్శ ప్రాయ ఉద్యోగని, తాను చేసిన సేవలు మాత్రం చిరస్మరణీయంగా నిలిచిపోయి రాజయ్య విలువలు, అనుభవం సమాజానికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, జిల్లా డి.టి.ఓ నాగ రాజు, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి, మోసం అంజయ్య, డాక్టర్ అరవింద్ రెడ్డి రామ్మోహన్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి,పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, మహమ్మద్ అజ రుద్దీన్, శ్రీనివాస్, కోమరయ్య, నర్సయ్య, కోండయ్య తదితరులు పాల్గొన్నారు.

# కనిపించని అభివృద్ధి కమిటీ..!

- అధికారులున్నా ఇష్టారాజ్యం
- అనేక సమస్యలతో సర్కారు ఆస్పత్రులు




**జనం పవర్, వరంగల్ బ్యూరో :** ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కుగా పిలువ బడుతున్న మహాత్మా గాంధీ వేయి పడకల స్మారక వైద్యశాల గొప్పలు చెప్పడానికే అన్నట్టు ఉంది. ఆస్పత్రిలో కనీస వసతుల లేమి కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. అయినా ఎవరూ పట్టించుకోరు. ఆస్పత్రిలో పూర్తిగా జవాబుదారీ తనం లేకుండాపోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యం లోకొందరు ఉద్యోగులు ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు అధికారులు తమకేం పట్టనట్లుగా ప్రేక్షక పాత్ర వహిసున్నారనే అపవాదు ఉంది. ఇదిలావుంటే గతంలో నెలకోసారి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించే వారు. ఇప్పుడు ఆఊసు లేకఏళ్ళు గడుస్తోంది. హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ (హెచ్ డీఎస్)లో స్థానిక కార్పొటర్ తోపాటు ఎమ్మెల్యేలు, మంత్రిస్థాయి ప్రజాప్రతి నిధులు, కొందరు ప్రముఖులు సభ్యులుగా వ్యవహరిస్తారు. కమిటీకి జిల్లాకలెక్టర్ అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. ఇంతటి ప్రాధాన్యత కలిగినా ఎవరుకూడా సమావేశాల మాటెత్తక పోవడం గర్హనీయం. గతంలో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన హెచ్ డీ ఎస్ సమావేశంలో తీర్మానించిన పలు సమస్యలు అప్పటికిప్పుడు పరిష్కరింపబడేవి. ఇప్పుడా జాడే లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. అంతేకాదు ఈ విషయం కలెక్టర్ దృ ష్టికి తీసుకు రాకుండా కొందరు కావాల నిదా టవేస్తున్నట్లుఆరో పణలువిని పిస్తున్నాయి.

**●ఇదీ ఎంజీఎం పరిస్థితి..?**

ఆస్పత్రిలో ఉన్నఓపి విభాగం పేరుకే ఉంది. నిత్యం వందలాది మంది రోగులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో రోగులకు ఇవ్వాల్సిన మందులు లభించడం లేదని బాధితులు ఆరోపించారు. ఇందులో ఒకటి ఉంటే ఇంకొకటి ఉండదు. నడవ లేని స్థితిలో ఉన్న రోగులను వీల్ చైర్ లో లేదా స్ట్రేచర్ మీద తీసుకు రావాల నుకుంటే ఒక్కటి అందుబాటులో ఉండ దు. ఎవరైతే డబ్బులు చేతిలో పెడతారో వాళ్ళ దగ్గరకే వాటిని తీసుకొస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వస్తాయి. ప్రతి సోమ, గురు వారాలలో ఆస్పత్రి సి బ్బందిని మంద లించే పరిస్థితి ఉండదు.

**●మందులిస్తారు అంతే...!**

ఓపి గదుల్లో రోగులను చూసిన సదరు డాక్టర్ ఓపిచిట్టీలపై మందులురాసి స్తారు. వాటిని తీసుకెళ్లి చాంతాడంతా లైన్ లో నిలబడి తీరా మందుల కౌంటర్ లో ఇస్తే మందులిస్తారు అంతే వాటిని ఎపు డ వేసుకోవాలి ఎలా వేసుకోవలన్నది చెప్ప రు. అడిగితే ఏంచెప్పాలే మందులి వ్వడమే పెద్ద ఎపుడేసుకోవలన్నది కూడా చెప్పాలా అని మీకు రాసిన డాక్టర్ దగ్గరికి పోయి అడగ మని అంటారు. తీరా డాక్టర్ దగ్గరకు పోతేఓపి టైం అయిపోయింది. డాక్టర్ వెళ్ళిపోయాడని సమాధానం వస్తుంది.

**●జూడాలదే ఓపి**

చాలా వరకు ఓపిగదుల్లో జూనియర్ డాక్టర్లే కనిపిస్తుంటారు. కొందరు డాక్టర్లు తమకు కేటాయించిన ప్రత్యేక గదుల్లో ఉంటారు. రోగులతాకిడి ఉన్న గదుల్లో జూనియర్ డాక్టర్లు ఉండి రోగులకు వైద్య సేవలు అందిస్తుంటారు. నాడీ పట్టి చూ డాల్సిన వైద్యులు కొందరు ప్రత్యేక గదు లకే పరిమితం కావడం విమర్శలకు తావి స్తోంది. రోగులకు తాగునీటివసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ఇదిలా వుంటే ఓపి గదుల్లో ఫ్యాన్లు పనిచేయడం లేదు.

**●అధికారులు రారు..**

ఇటువంటి పరిస్థితి లో కూడా పై అధికారులు ఓపిబ్లాకు వైపురారు..కన్నెత్తి కూ డా చూడరనే విమర్శలున్నాయి. పరిస్థి తులు ఎలా ఉన్నా రోగులు, వైద్య సిబ్బంది భరించాల్సిందే. అధికారుల పర్యవేక్షణ ఉన్న దాఖలాలు లేవనే ఆరోపణలు న్నా యి. ఓపి విభాగాలలో కనీస వసతులు లే కపోవడం పలు విమర్శలకు తావి స్తోంది.

**●మందుల కొరత**

ఓపీ మందుల విభాగంలో మందుల కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వైద్యులు రాసిచ్చిన ఓపిచీటిలో అవసరమైన మందులు రోగులకు అందడం లేదు. ఒకటి ఉంటే ఇంకొకటి ఉండదు అన్న ప రిస్థితులు రోగులను వెక్కిరిస్తాయి. సర్కా రు దవాఖానకు వచ్చేరోగుల్లో అధిక శాతం ఎదరోగులే. దవాఖానలో లేని మందులు బయటకొనుగోలు చేయలేక పోతున్నారు. ఇవేగాకుండ ఆస్పత్రిలో అనేక సమస్యలు తిష్టవేసినట్లు పలువురు వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ స మావేశంఎర్పాటు చేస్తారో లేదో చూడాలి.

## నేటి కలెక్టరేట్ ముట్టడికి తరలిరండి

● ఎమ్మార్పీఎస్ నేత మాట్ల వెంకటస్వామి పిలుపు



**జనంపవర్, భీమదేవరపల్లి, సెప్టెంబర్ 7:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాకమునుపు పింఛనుదారులు పొందుతున్న వివిధ పింఛన్లను పెంచి ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ అధికారం లోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ఆ హామీ ఊసే ఎత్తకుండా పింఛన్ దారులను మోసం చేస్తోందని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మాట్ల వెంకటస్వామి విమర్శించారు. ముల్కనూర్ లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మందకృష్ణమాదిగ నాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుండి చేస్తున్న వివిధ పోరాటాల మూలంగానే నేడు ఈ స్థాయిలో లబ్ధిదారులు పింఛన్లు పొందుతున్నారని గుర్తు చేశారు. మందకృష్ణ పిలుపు మేరకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలనే డిమాండ్‌తో నేడు(సోమవారం) హను మకొండ కలెక్టరేట్ ముట్టడి జరుగనుందని, దీనికి జిల్లాలోని వృద్దులు, వితంతువులు, గీత, చేనేత, ఒంటరి, వికలాంగుల పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మాట్ల వెంకటస్వామి పిలుపునిచ్చారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పగడాల కాళి ప్రసాద్



**జనం పవర్,నడికూడ సెప్టెంబర్ 07:** నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన ఇటీవల వివిధ కారణాలతో మరణించిన లిచెక్క రాజక్క, చెక్క శంకరయ్య, ఓరుగంటి లచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు ఆర్థిక సహాయాన్ని అంధిచిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ మ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోగుల రాజి రెడ్డి, తాళ్లపెల్లి హరికృష్ణ, జవ్వాజి రమేష్, సల్పల సురేష్, కోడెపాక కుమారస్వామి,ఇంద్ర సేన రెడ్డి, సమ్మయ్య,జవ్వాజి శంకరయ్య,చెక్క కొమురయ్య, బొల్ల కుమారస్వామి,బొల్ల కుమార్, జవ్వాజి రాజకుమార్, చెక్క రమేష్ తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టాటా ఏఐఏలో చీఫ్ బిజినెస్ లీడర్‌గా తానికొండ నాగేంద్ర రెడ్డి

- అభినందనలు తెలిపిన తోటి లీడర్లు



**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 7:** టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో సేవలందిస్తున్న తానికొండ నాగేంద్ర రెడ్డి తక్కువ కాలంలోనే అసాధారణ ప్రతిభ కనబరిచి చీఫ్ బిజినెస్ లీడర్గా(సిబిఏ) స్థాయికి ఎదిగారు. ఇందుకు సంబంధించిన ప్రకటన ఆయన ఆదివారం విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మొదటి సిబిఏ గా నిలిచిన ఆయన గతంలో వేలాది నిరుద్యోగులకు శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పించారు. తరువాత టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్‌లో కెరీర్ ప్రారంభించి ఇన్సూరెన్స్ రంగం లో కూడా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఇన్సూరెన్స్ ద్వారా వేల కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పిస్తున్నారు. కష్టపడి పనిచేసి నాయకత్వ నైపుణ్యాలను నిరూపించి కష్టమర్ల విశ్వాసాన్ని గెలుచుకుని ఈ ప్రతిష్టాత్మక ప్రమోషన్ సాధించారు. ఆయన విజయంపై కంపెనీ ఎంప్లాయీస్, తోటి లీడర్స్, అడ్వైజర్స్ అభినందిస్తూ శుభకాంక్షలు తెలిపారు.

## భారీ వర్షానికి వరద నీటిలో చిక్కిన బస్సు

- ప్రయాణికులను కాపాడిన సీఐ షుకూర్



**జనం పవర్, వరంగల్ సెప్టెంబర్ 7:** వరంగల్ నగరంలో ఆదివారం ఉదయం కురిసిన భారీ వర్షం కారణంగా వరంగల్ ప్రాంతం లోని రైల్వే అండర్ బ్రిడ్జి కింద భారీగా వర్షం నీరు చేరుకోవడంతో బస్సు ఒక్కసారిగా వరద నీటిలో చిక్కి బస్సు నిలిచిపోవడం జరిగింది. భారీ నీటిలో బస్సు ఒక్కసారిగా ఆగిపోగా ప్రయాణికులు భయంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఇంతేజార్ గంజ్ సీఐషుకూర్ వెంటనేతన సిబ్బందితో కలిసి తాళ్ల సహాయంతో ప్రయా ణికులను సురక్షితంగా కాపాడారు. ఈ సందర్భంగా ఇంతేజార్ గంజ్ సీఐ షుకూర్ ను తనతో పాటు సిబ్బందిని పలువురు అభినందించారు.

## సాంబయ్య గౌడ్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళి



**జనం పవర్,పరకాల సెప్టెంబర్ 07 :** పరకాల పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూజారి సాంబయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి దశదినకర్మ ఆదివారం డిపిఆర్ గార్డెన్స్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి మరియు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి మాట్లాడుతూ సాంబయ్య గౌడ్ అందరితో సన్నిహితంగా ఉండేవారని వారు ఎక్కడున్నా తన ఆత్మ శాంతి చేకూరాలన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి,మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదమల్ల కిషోర్, నల్లబోలా కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాన పడితే చాలు మునగాల్సిందే

- రైల్వే అండర్ బ్రిడ్జి అభివృద్ధిని పూర్తిగా మరచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



**జనంపవర్, వరంగల్ సెప్టెంబర్ 7:** ప్రభుత్వాలు మారుతున్నా.. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర పాలకులు పూర్తిగా మరిచారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో భారీ వర్షాలతో అండర్ బ్రిడ్జి ప్రాంతం మరియు ఇతర లోతట్టు ప్రాంతాలు పూర్తిగా మునిగిపోవడంతో అప్పటి మంత్రులు, మరియు స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఇతర మరమ్మత్తుల పేరుతో అధికారులు తూతూ మంత్రంగా అభివృద్ధి తదితర మరమ్మతులు చేస్తున్నామంటూ.. ప్రజాధనాన్ని కొల్లగొట్టిన సంగతి అందరికీ తెలిసిందే.? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కానీ, వరంగల్ నగరంలోని లోతట్టు ప్రాంతాలు కనీస మరమ్మతులకు నోచుకోక పోవడం నగర ప్రజలకు దురదృష్టకరంగా మారుతుందని అన్నారు. నగరంలో ప్రతీ డివిజన్లో డ్రైనేజీ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం డ్రైనేజీలలో దోమల మందు కొట్టడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు ఇతరాత్ర కీటకాలతో ప్రజలు నానా రోగాల బారిన పడుతున్నారని అన్నారు. డివిజన్ల లోనిసిసి రోడ్లు అధ్వానంగా పూర్తిగా గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నగరఅభివృద్ధిపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరికి కారణమవుతుందని అన్నారు. ఇప్పటికైనా పాలకులు మరియు అధికారులు నగర అభివృద్ధిపై దృష్టి సారించాలని పలువురు నగర ప్రజలు కోరుతున్నారు.

## యూరియా కొరతపై ప్రభుత్వం స్పందించాలి

- సమస్య తీరుపై స్పందించకుంటే పోరు బాట
- సీపీఐ నేతగౌని నాగేశ్వర రావు




**జనంపవర్,భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 7:** రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను ఫారెస్ట్ అధికారుల పంటల ధ్వంసంచేసే సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కూలీలైన్‌లోఎస్కే ఉమర్ అధ్యక్షతన జరిగిన సమా వేశంలో ఆయన ప్రసంగిస్తూ రైతులు సాగుచేసుకుంటున్న పంటలకు యూరియా అంధక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికా రులకు ఈ ప్రభుత్వానికి ఉందని ఆయన అన్నారు. యూరియా సమస్య వలన అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెల్లవారుజాము మూ డు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు లైన్‌లోనిలబడితే ఒక బస్తాకూడా దొరకడం లేదని తెలిపారు. యూరియా సమస్యల రైతుల మధ్య అధికారుల మధ్య గ్రామాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. సీజన్లో సరైనసమయానికి పంటకి యూరియా ఇవ్వక పోవడం వలన పంటలు దెబ్బ తినే పరిస్థితి ఉందని తక్షణమే ఈ సమస్యను పరిష్క రించాలని పేర్కొన్నారు. పోడు భూముల పేరుతో ఫారెస్ట్ అధి కారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చేతికి వచ్చిన పంటని సర్వ నాశనం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని ఈపద్ధతిని వెంటనే మానుకోవాలని ఈ సీజన్‌వరకు అవ కాశం ఇచ్చి పంట సీజన్ అయిపోయాక రైతులతో మాట్లాడి సమస్యను పరిష్క రిం చు కోవాలని వారన్నారు. ఫారెస్ట్ అధికారుల కండ్ల ముందే సాగుచేసుకుని విత్తనాలు వేసుకొని చేతికొచ్చిన నిలువెత్తు పంటను ఫారెస్ట్ అధికారులు కావాలని ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఫారెస్ట్‌వారు పంటల విధ్వంస చర్యలు మానుకోవాలని ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేసిన పంటలకు, అకాలవర్షాల వల్లనష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈసమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ డి.ఎఫ్.ఓచొరవ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా నాయకులు ఎస్ కే ఉమర్, కుంజ కృష్ణ, మారుతి రాఘవులు, రమేష్, సత్యనారాయణ, లక్ష్మయ్య, సవాళ్ల ఆదినారాయణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

- 8న జరిగే కలెక్టర్ కార్యాలయం ధర్నాకు తరలిరావాలి
- 9న కొత్తగూడెం క్లబ్‌లో సీపీఐ మాజీ జాతీయ నేత సురవరం సంస్మరణ సభ
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా



**జనం పవర్ భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 7 :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారానికి కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని అవసరమైతే ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో ఆదివారం జరిగిన సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల సమితిసమావేశానికి అయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిస్కారంకోసం స్థానిక శాస నసభ సభ్యులు కూనంనేని సాంబశి వరావు నిరంతరం కృషి చేస్తున్నారని మండలంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలకు విస్తృత ప్రచారంకల్పించడం ద్వారాపార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. వ్యవసాయ కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యలు పోడు భూముల సమస్య ఫారెస్టు అధికారుల దాడులుతదితర డిమాండ్ల పరిస్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాసమితి ఆధ్వర్యంలో సోమవారం జరగనున్న కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పార్టీలకతీతంగా జిల్లా నలు మూలల నుంచి వ్యవసాయ కార్మికులు పార్టీ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. 9నకొత్తగూడెం క్లబ్బులో సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణసభ నిర్వ హిస్తున్న ట్లు తెలిపారు. సంస్మరణ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజ రుకా వాల ని కోరారు. సమావేశంలో మండల నాయకులు దీటి లక్ష్మి పతి,రత్న కుమారి, మామిడాల ధన లక్ష్మి, నూనావత్ గోవిందు, కంటెం శ్రీనివాసరావు,శాపావత్‌రవి, కళ్లెం పూర్ణచందర్ రావుతదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ముధోల్ తహసీల్దార్ కార్యాలయం

**- వందేళ్ల భవనంలోనే ఆఫీస్ నిర్వహణ**

**- విశాలమైన స్థలం ఉన్నా భవన నిర్మాణానికి మంజూరు కాని నిధులు..**




**జనం పవర్, భైంసా, సెప్టెంబర్ 7:** ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. కొన్ని సంవత్సరాల నుంచి ఈ పురాతన భవనంలోని మూడు గదుల్లో ముథోల్ ఉపకోశాధి కార్యాలయం కొనసాగుతోంది. మిగతా గదుల్లో తహసీల్దార్ కార్యాలయం నిర్వహణ కొనసాగుతోంది. ప్రస్తుతం ఈ భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదంగా మారింది. కార్యాలయం పైకప్పు పెచ్చులు ఊడిపోవడంతో ఇనుప ఊచలు బయటకు తేలి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గోడలు, స్తంభాలకు పగుళ్లు ఏర్పడి ఊడిపోతున్నాయి. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితోపాటు పనుల నిమిత్తం వచ్చే స్థానికుల సైతం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. కార్యాలయ భవనం జీవితకాలం ముగిసిన ఇంకా అందులోనే కొనసాగించడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. నిజాం కాలంలో సుమారు 1920లో ఈ కార్యాలయ భవనం నిర్మించారని ముధోల్‌లోని వయోవృద్ధులు పేర్కొంటున్నారు. ఈ కార్యాలయం నిర్మించి వంద సంవత్సరాలు కావస్తుంది. ఇదే భవనంలో తహసీల్దార్‌తో పాటు ఉపకోశాధికార్యాలం కొనసాగుతోంది. తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. భావన స్లాబ్ పెచ్చులు ఉండడం కాకుండా వర్షం వస్తే ఊరుస్తుంది. దీంతో కార్యాలయ ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ విధులకు హాజరవుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు కార్యాలయం మొత్తం తడిసి పోతుంది. సుమారు వందేళ్ల పాత భవనం కావడంతో శిథిలవస్థకు చేరింది. తహసీల్దార్ గదితో పాటు రికార్డుల గది తదితర అన్ని గదులు దెబ్బతిన్నాయి.

వర్షాకాలంలో అన్ని గదుల పైకప్పు నుంచి వర్షపు నీరు గదిలోకి చొచ్చుకొని వస్తుంది. ఏ సమయంలో ఎక్కడి నుంచి పైకప్పు పెచ్చులతో ప్రమాదం ముంచుకొస్తుందోనని అధికారులు భయపడుతున్నారు. మరమ్మతులు చేపట్టిన భవనం నిలువదని, ఈ కార్యాలయ భవనం కాలం చెల్లిందని గ్రామస్తులు, అధికారుల సైతం పేర్కొంటున్నారు. ముధోల్- బాసర-తానూర్ మండలాల నుంచి ఈ ట్రెజరీ కార్యాలయానికి సంబంధిత అధికారులు, నాయకులు వసారు. అంతేకాకుండా ముధోల్ నియోజకవర్గ కేంద్రం కావడంతో పని నిమిత్తం కార్యాలయానికి అనునిత్యం ప్రజలు వస్తూ పోతుంటారు. ఈ కార్యాలయానికి విశాలమైన స్థలం ఉంది కానీ, కార్యాలయ భవనం మాత్రం వంద సంవత్సరాల క్రితం భవనం ఉంది. ఏ ప్రభుత్వం వచ్చినా నూతన భవనానికి నిధులను మంజూరు చేస్తలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెప్పుకోవడానికి పేరుకే ముధోల్ నియోజకవర్గ కేంద్రం, కానీ కార్యాలయ నూతన భవనాలు శూన్యం. మొదటగా పెద్ద సమస్యలే ప్రధాన కార్యాలయ నూతన భవనాల నిర్మాణానికి నోచుకోవడం లేదు. నూతన ప్రజాప్రతినిధులు ఎన్నికై వస్తున్న ప్రధాన కార్యాలయాలకు పట్టించు కునే నాథుడే లేరు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతా ధికారులు స్పందించి ముధోల్ తహసీల్దార్, ట్రెజరీ కార్యా లయాలకు నూతన భవనాలు నిర్మించాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

## అందుబాటులో సబ్సిడీ పనిముట్లు

**- ఏడీఏ రాజానరేందర్**



**జనం పవర్, బెల్లంపల్లి, సెప్టెంబర్ 7:** బెల్లంపల్లి వ్యవసాయ డివిజన్‌లో సబ్సిడీపై పనిముట్లు అందుబాటులో ఉన్నట్లు ఏడీఏ రాజానరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025- 26 సంవత్సరానికి గాను వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా స్మామ్ ద్వారా వ్యవసాయ పనిముట్లు 40 నుంచి 50 శాతం సబ్సిడీపై కేటాయించినట్లు పేర్కొన్నారు. బ్యాటరీ స్ప్రేయర్లు 292, పవర్ స్ప్రేమర్లు 51, రోటో పీటర్లు 19, సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్ 3, కల్టివేటర్లు 17, బండ్ పార్మర్ 2, పవర్ వీడర్లు 3, బ్రష్ కట్టర్లు 3, పవర్ టెల్లర్లు 2 అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. వ్యవసాయ పనిముట్లు కావలసిన రైతులు ఈ నెల 12 లోపు మండల వ్యవసాయాధికారికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## గణేష్ లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న శ్రీజ చారిటబుల్ ట్రస్ట్ యజమాన్యం



**జనం పవర్, మంచిర్యాల, సెప్టెంబర్ 7:** మంచిర్యాల పట్టణ ఐబీ చౌరస్తాలోని బాల గణేష్ మిత్రమండలి మండపం లడ్డును శ్రీజ చారిటబుల్ ట్రస్ట్ యజమాన్యం దక్కించుకున్నారు. బాల గణేష్ మిత్రమండలి సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా 25 కిలోల లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో 25,116 రూపాయలతో శ్రీజ చారిటబుల్ ట్రస్ట్ అధినేత నాగరాజు-లక్ష్మి (సాయితేజ వర్మ సెక్యూరిటీస్, మ్యాన్ పవర్ ఏజెన్సీ యజమాని) దంపతులు దక్కించుకున్నారు. నాగరాజు లక్ష్మి దంపతులను సన్మానించారు. నాగరాజు మాట్లాడుతూ వేసవి కాలంలో శ్రీజ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద యువతకు సహాయ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

## ఖానాపూర్ పట్టణంలోని ఆలయాల్లో చోరీ



**జనం పవర్, భైంసా, సెప్టెంబర్ 7:** ఖానాపూర్ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి, గాయత్రి మాత, ఈశ్వరి దేవి ఆలయాల్లో చోరీ జరిగింది. గణేష్ నిమజ్జనం సందర్భంగా పట్టణవాసులు శోభాయాత్రకు బయలుదేరగా శనివారం రాత్రి 12 నుంచి 1 గంటల మధ్య దుండగులు మాతల పుస్తెలు, హుండీలను ఎత్తుకెళ్లారు. తర్లపాడు గ్రామంలోని ఓంకారేశ్వర, అగ్గి మల్లన్న దేవాలయాల్లో కూడా శనివారం దొంగతనం జరిగింది. ముందుగా సీసీ కెమెరాను ధ్వంసం చేసి, దానికి సంబంధించిన డివిఆర్లను కూడా తీసుకెళ్లారు. ధ్వంసం చేసిన సీసీటీవీ అస్తి నష్టం సుమారు 80 వేల వరకు ఉంటుందని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. ఆదివారం ఉదయం స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలాలకు చేరుకొని పరిశీలించి దర్యాప్తు ముమ్మరం చేశారు. కాగా సమగ్ర పరిశోధన చేసి దుండగులను త్వరలోనే పట్టుకుంటామని ఖానాపూర్ ఎస్సై రాహుల్ తెలిపారు.

## ఐబీ దర్గా నుంచి ముస్లింల ర్యాలీ



**జనం పవర్, చెన్నూరు, సెప్టెంబర్ 7:** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో ఈద్ మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకొని ముస్లింలు ఆదివారం పటణ పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఐబీ దర్గా నుంచి పుర వీధుల గుండా సాగిన ర్యాలీలో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్లోకాలు పాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బషీర్, అన్వర్, ఆజీ, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**ఏఐటీయూసీ నాయకులు**



**జనం పవర్, జైపూర్, సెప్టెంబర్ 7:** కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం ఓసీపీలోని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఏఐటీయూసీలో ఎక్కువ సంఖ్యలో చేరారు. సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, బ్రాంచ్ అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్, పల్ల రాజశేఖర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ పాల్గొన్న కార్యక్రమంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో దాదాపు 33 వేల మంది పైచిలుకు కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వారంతా శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆరోపించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో యాజమాన్యం వైఫల్యం చెందుతుందని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అరకొర వసతులు అనుభవిస్తున్నారని తెలిపారు. బ్యాంకు ద్వారా జీతాలు చెల్లింపు లేదన్నారు. కాంట్రాక్టు మారిన గతంలో పనిచేసిన కార్మికులనే కొనసాగించాలని కోరారు. ఉద్యోగ భద్రత, వైద్య సౌకర్యం వంటి మౌలిక వసతులు తాము గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడే కల్పించామని గుర్తు చేశారు. ఆ తర్వాత వచ్చిన గుర్తింపు సంఘాలు కనీసం కాంట్రాక్టు కార్మికులను పట్టించుకోలేదన్నారు. తాము తిరిగి మళ్లీ గుర్తింపు సంఘంగా గెలిచిన వెంటనే సింగరేణి చరిత్రలో ఏనాడు లేని విధంగా పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల్లో వాటాగా ఐదు వేల రూపాయలు ఇప్పించామన్నారు. గతంలో కాంట్రాక్టు కార్మికుడు మరణిస్తే ఎక్స్‌గ్రేషియా ఉండేది కాదన్నారు. తాము యాజమాన్య ప్రభుత్వాలతో మాట్లాడి కాంట్రాక్టు కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించుటకు ఒప్పందం చేశామన్నారు. కాంట్రాక్టు కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య సౌకర్యం అందించే విధంగా ఈఎస్ఐ సదుపాయం యాజమాన్యం ఏర్పాటు చేసేలా ఒప్పించామని పేర్కొన్నారు. కోల్ ఇండియాలో కాంట్రాక్టు కార్మికులకు అమలవుతున్న హై పవర్ కమిటీ వేతనాలు, చట్టబద్ధమైన లీవులు, సిక్ లీవులు, జాతీయ పండుగల సెలవులను ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరామన్నారు. వెంటనే యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో భవిష్యత్తులో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఆర్జీవన్ బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం, రంగు శ్రీనివాస్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్, ఉపాధ్యక్షుడు కాతరాజు ప్రభాకర్, కార్యదర్శి వీరేశం, ఫిట్ కార్యదర్శిలు శ్రీకాంత్, మారుపెల్లి సారయ్య, సోషల్ మీడియా ఇంచార్జి జాడి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**యూనియన్‌లో చేరిన కార్మికులు..**

వన్నె శ్రీనివాస్, జి.సాయికుమార్, ఇర్ఫాన్, షబ్బీర్, మహేందర్, శంషుద్దీన్ ,అబ్దుల్లా, శివకుమార్, రాజశేఖర్, జాడి సతీష్, రాజా చారి, మహేందర్, ఇత్తకారుద్దీన్ సందీప్ తదితరులు యూనియన్‌లో చేరినట్లు ఏఐటీయూసీ నాయకులు తెలిపారు.

## బాసర ఆలయం మూసివేత



**జనం పవర్, భైంసా, సెప్టెంబర్ 7:** నిర్మల్ జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ ద్వారాలను ఆదివారం మధ్యాహ్నం మూసేశారు. ఆదివారం అర్ధరాత్రి సంభవించే చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 1:30 గంటలకు ఆలయ పూజారులు, వేద పండితులు చరణములతో ద్వారా బంధనం చేశారు. గ్రహణం సందర్భంగా సోమవారం ఉదయం జరిపే అభిషేక పూజలు ఉండవని ఆలయ ఈవో అంజనీ దేవి తెలిపారు. గ్రహణం అనంతరం సోమవారం ఉదయం నాలుగు గంటలకు అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలను గోదావరి జలాలతో సంప్రోక్షణ, నిత్యాభిషేకం, ముగ్గురమ్మలకు మహా హారతి, నివేదన లాంటి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తిరిగి ఉదయం 7:30 గంటల నుంచి పూజలు యధావిధిగా కొనసాగుతాయని ఈవో చెప్పారు.

## నర్సాపూర్ (జి)లో మహిళల గాజుల సవ్వడి



**జనం పవర్, భైంసా, సెప్టెంబర్ 7:** నర్సాపూర్ జి మండల కేంద్రంలో గల ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం భరద్వాజ్ నగర కాలనీ మహిళలు నిర్వహించిన గాజుల సవ్వడి కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో మహిళలు మహేంది పెట్టుకుని పసుపు, కుంకుమ వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అనంతరం కొత్త గాజులను ధరించారు. ఆదివారం సెలవు దినం కాబట్టి మహిళా ప్రభుత్వ ఉద్యోగులు, బీడీ కార్మికులు, కూలీలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రోజంతా ఆటపాటలతో మహిళలు సరదాగా గడిపారు. చివరిగా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తూ స్టీల్ ప్లేట్లలో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని మహిళలందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## కుంటాల గజ్జలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**జనం పవర్, భైంసా, సెప్టెంబర్ 7:** కుం టల మండల కేంద్రంలోనీ ప్రముఖ శ్రీ గజ్జలమ్మ దేవి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు అమ్మవారిని హారతి నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందిం చారు. సెలవు రోజు కావడంతో భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారి ఆల యానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. సెలవు రోజు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కమిటీ సభ్యులు దగ్గరుండి భక్తులకు ఇబ్బంది కాకుండా చూశారు.

## బోసి కర్ర వరసిద్ధి వినాయకుని ఆలయ హుండీ లెక్కింపు



**జనం పవర్, భైంసా, సెప్టెంబర్ 7:** తానూర్ మండలంలోని బోసి గ్రామంలో గల కర్ర వరసిద్ధి వినాయకుడి ఆలయ హుండీని ఆదివారం లెక్కించారు. 11 రోజులు పూజలు అందుకున్న కర్ర వరసిద్ధి వినాయకుడి ఆదాయం రూ1,56,550 నగదు వచ్చింది. నగదుతో పాటు 18 తులాల వెండి, 2 మసాలా, 2 గురజాల బంగారం, అమెరికా డాలర్ హుండీలో లభించాయి. ముడుపుల రూపంలో రూ.58 వేల విలువైన వెండి వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ గ్లోబల్ లీడర్స్ సదస్సులో భూమి పెడ్నేకర్






జెనీవాలో జరిగిన ప్రతిష్ఠాత్మక యంగ్ గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ 2025లో పాల్గొన్న తొలి భారతీయ నటిగా నిలిచింది బాలీవుడ్ నాయిక భూమి పెడ్నేకర్. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న ఈ సదస్సులో ప్రపంచవ్యాప్త సవాళ్లను చర్చించి అర్థవంతమైనమార్పునుతీసుకురావడానికి పలు రంగాలలో గుర్తింపు తెచ్చుకున్న యువతరం వ్యక్తులు సమావేశం అయ్యారు. భూమి సామాజిక మాధ్యమాల ద్వారా ఈ సదస్సుకు సంబంధించిన ఆనందకరమైన క్షణాలను,అభిప్రాయాలనుపంచుకున్నారు. ఆమె సినిమాల్లో బలమైన నాయికా ప్రాధాన్య పాత్రలు పోషించడమే కాదు పర్యావరణ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తోంది. ఆమె తదుపరి వెబ్ సిరీస్ 'దల్దాల్'లో కనిపించనుంది. ఇందులో ఆమె పోలీసు పాత్రను పోషిస్తుంది.




# డిసెంబరుపై అఖండ 2 గురి

నాలుగేళ్ల క్రితం డిసెంబరులో 'అఖండ'తో బాక్సాఫీస్ బరిలో దిగి భారీ విజయాన్ని అందుకున్నారు కథానాయకుడు నందమూరి బాలకృష్ణ. ఇప్పుడదే మ్యాజిక్‌ను 'అఖండ 2: తాండవం'తో పునరావృతం చేసేందుకు సమాయత్తమవుతున్నారు. బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంయుక్తా మేనన్ కథానాయిక. ఆది పినిశెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. నిర్మాణాంతర పనుల్లో ఉన్న ఈ సినిమా డిసెంబరు తొలి వారంలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. దీని కోసం ఆ నెల 5వ తేదీని ఖరారు చేయనున్నట్లు తెలిసింది. ఆధ్యాత్మిక అంశాలతో నిండిన ఈ మాస్ యాక్షన్ చిత్రంలో బాలకృష్ణ రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ సినిమాకి తమన్ సంగీతమందిస్తుండగా.. సి.రామ్‌ప్రసాద్, సంతోశ్ డిటాకే ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు.

## స్పోర్ట్స్



# ఖాతా తెరిచిన బెంగళూరు

ప్రో కబడ్డీ సీజన్-12లో బెంగళూరు బుల్స్ ఖాతా తెరిచింది. శనివారం 38-30తో పట్నా పైరేట్స్‌ను ఓడించింది. అలీరెజా (10), ఆశిష్ మలిక్ (8) విజయంలో కీలకపాత్ర పోషించారు. తొలి పది నిమిషాల్లో బెంగళూరు, పట్నా డిఫెన్స్‌లో బలంగా కనిపించాయి. పట్నా 8-6తో కాస్త ఆధిక్యం సాధించింది. ఓ సూపర్ ట్యాకిల్‌తో బెంగళూరు ఆటగాడు గణేశ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అలీరెజా కూడా సత్తా చాటడంతో విరామ సమయానికి బెంగళూరు 19-15తో ఆధిక్యంలో నిలిచింది. ద్వితీయార్ధం ఆరంభంలో సుధాకర్ మెరుపులతో పట్నా పుంజుకున్నా.. బెంగళూరు జోరు కొనసాగించింది. ఆఖరిదాకా మ్యాచ్ నువ్వానేనా అన్నట్లు సాగినా చివరికి విజయం బెంగళూరునే వరించింది. మరో మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ 37-28తో తమిళ్ తలైవాస్‌పై నెగ్గింది. బ్రేక్ సమయానికి గుజరాత్ 18-12తో ఆధిక్యంలో నిలిచింది. విరామం తర్వాతా దూకుడు కొనసాగించి విజయాన్ని అందుకుంది. నితిన్ పన్వర్ (8), రాకేశ్ (6) గుజరాత్‌ను గెలిపించారు.

# 'టీమ్‌ఇండియాతో ఆ జట్టు కూడా ఫైనల్ ఆడే అవకాశం ఉంది'




యూఏఈ వేదికగా ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. టీ20 ఫార్మాట్‌లో ఈ సారి మ్యాచ్‌లు జరగనున్నాయి. మొత్తం ఎనిమిది జట్లు పోటీ పడుతున్న ఈ మెగా టోర్నీలో అందరి దృష్టి.. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ మీదే ఉండనుంది. గ్రూప్ ఏలో భారత్, పాకిస్థాన్, యూఏఈ, ఒమన్ ఉన్నాయి. గ్రూప్ బీలో అఫ్గానిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్ పోటీ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. ఈ ఆసియా కప్ ఫైనల్స్‌లో భారత్, అఫ్గానిస్థాన్ తలపడే అవకాశం ఉందని జోస్యం చెప్పాడు. 'అఫ్గానిస్థాన్ జట్టును తేలిగ్గా తీసుకోవడానికి లేదు. వారు తగినన్ని టైటిళ్లు కైవసం చేసుకోలేదు. ఇప్పటి వరకు ఆసియా కప్ సైతం గెలవలేదు. కానీ.. వారు టీ20 ప్రపంచకప్‌లో సెమీ ఫైనల్ వరకు చేరుకున్నారు. వన్డే ప్రపంచకప్‌లో కూడా బాగా రాణించారు. వారు ఆసియా కప్‌లోనూ సత్తా చాటే అవకాశం ఉంది' అని ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానల్‌లో విశ్లేషించాడు. 'వారి జట్టు బలంగా ఉంది. ముజీబ్ ఉర్ రెహమాన్, అల్లా గజన్‌ఫర్ కూడా ఆడగలరు. ముఖ్యంగా వారి బౌలింగ్ దళం బలంగా ఉంది. నేను ఇంతకుముందు భారత్, శ్రీలంక ఆసియా కప్ ఫైనల్స్ ఆడతాయని చెప్పాను కానీ.. టీమ్‌ఇండియా, అఫ్గానిస్థాన్ కూడా ఫైనల్ ఆడే అవకాశముంది' అని ఆకాశ్ చోప్రా వివరించాడు. మందకొడిగా ఉండే యూఏఈ పిచ్‌లు అఫ్గానిస్థాన్‌కు కలిసి వస్తాయని అతడు అభిప్రాయపడ్డాడు. అలాంటి పరిస్థితుల్లో వాళ్లు ఏకంగా 16 ఓవర్ల పాటు స్పిన్ బౌలింగ్ వేయగలరని అంచనా వేశాడు. 'ప్రస్తుతం అఫ్గానిస్థాన్ జట్టు అనుభవజ్ఞులు, యువతతో సమతూకంగా ఉంది. మహమ్మద్ నబీ, రషీద్ ఖాన్, సెదికుల్లా అటల్, ఇబ్రహీం జద్రాన్, రహ్మానుల్లా గుర్బాజ్, అజ్మతుల్లా ఒమర్జాయ్‌లాంటి ఆటగాళ్లతో ఆ జట్టు బలంగా ఉంది. అలాగే ఆ టీమ్ నలుగురు స్పిన్నర్లనూ ఆడించగలదు. దీంతో వారు ఏకంగా 16 ఓవర్లపాటు స్పిన్ బౌలింగ్‌తో అటాక్ చేయగలరు' అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.

PRINTED PUBLISHED,OWNED BY G.THIRUPATHI,PRINTED AT SRK PRINTERS (V)KOKKERAKUNTA (M)RAMADUGU (D)KARIMNAGAR 505001.TELANGANA,
PUBLISHED FROM H.NO 10-6-219, KISAN NAGAR,KARIMNAGAR 505001,TELANGANA.RNI NO TEL TEL/2016/69862, EDITOR:BANDARI MARUTHI.